నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | అక్టోబర్ 18, 2024 | www.navatelangana.com

రెడ్ క్రాస్ సమీకృత భవనానికి సహకరించాలి
-ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సమీకృత భవనాన్ని నిర్మాణానికి సహకరించాలని రాష్ట్ర గవర్నరుని స్థానిక ఎమ్మెల్యే ఎన్ఎం శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హైదరాబాద్ లోని రాజ్‌భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ సంస్థ ను ఆధునీకరణ చేపట్టాలని, అలాగే విశాలమైన ప్రాంగణం లో రెడ్ క్రాస్ బిల్డింగ్ నిర్మాణానికి , ప్రస్తుతం నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంకు ను ఇంకా అభివృద్ధి చేసుకొవాలని, మల్టీపర్పస్ గా ఉండే విధంగా రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఒక సమీకృత అత్యాధునిక ఆస్పత్రి ని ఏర్పాటు చేసి, ప్రతి రోజూ అక్కడ డాక్టర్లు ఔట్ పేషెంట్స్ కు సేవలందించే విధంగా సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే అన్ని వసతులతో కూడిన ఒక డయాగ్నొస్టిక్ సెంటర్ ను ప్రారంభించు కోవడానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని ఆయన గవర్నర్‌కి విన్నవించారు. అలాగే వృద్ధులకు సంబంధించి వృద్ధాశ్రమం ఏర్పాటుకు, రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు సహకరించాలని ఆయన గవర్నర్ గారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ నియోజకవర్గం లో జరుగుతున్న ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ గురించి వివరిస్తూ, ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న 200 మంది నిరుపేద విద్యార్థులకు ఉచితంగా మెడికల్ మరియు ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. అంతే కాకుండా రానున్న 10 సంవత్సరాల్లో 20 వేల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో వారిని ఆర్థికంగా ఆదుకొనేందు విద్యా నిధి ఏర్పాటు చేస్తున్నట్లు గవర్నర్‌కి వివరించారు. మహబూబ్ నగర్ జిల్లా ను త్వరలో సందర్శిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే , రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ శ్రీరాములు, జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, మారే పల్లి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలపై పలు గ్రామాల్లో అభ్యంతరాలు

నవతెలంగాణ- నవాబ్ పేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీల అమలు చేయాలనే సదుద్దేశంతో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటుకు గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. ఈ సందర్భంగా నవాబుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కమిటీల విషయంలో కొందరి నాయకులు కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండానే కమిటీ వేశారని అంటున్నారు. రామ్ సింగ్ తాండ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీకి సంబందించి కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పార్టీ గ్రామ అధ్యక్షుడికి కూడా తెలియకుండ కొందరు నాయకులు వ్యక్తిగత నిర్ణయాలతో కమిటీ వేశారని ఈ కమిటీలను ఒక్క పార్టీ కార్యకర్తగా పూర్తి స్థాయిలో ఖండిస్తున్నానని కాంగ్రెస్ పార్టీ నాయకుడు సోషల్ మీడియాలో ఖండించారు. ఈ కమిటీపై మొత్తం గ్రామపంచాయతీ పార్టీ కార్యకర్తల సలహాలు, సూచనలు పూర్తి స్థాయిలో స్వీకరించి కమిటీని మళ్ళీ ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.

అక్టోబర్1 నుండి 16వరకు ప్రపంచ ఆకలి దినంగా ప్రకటించాలి

- తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మల్లెపాగ విజయలక్ష్మి



నవతెలంగాణ- నవాబ్ పేట

అక్టోబర్ 1 నుండి 16వరకు ప్రపంచ ఆహార దినాన్ని ప్రపంచ ఆకలి దినంగా ప్రకటించాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మల్లెపాగ విజయలక్ష్మి తహశీల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రాన్ని సమర్పించారు. తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ వివిధ జిల్లాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాల ద్వారా వ్యవసాయ కూలీలు, అసంఘటిత కార్మికుల పని దినాలు,రోజువారి వేతనం, సామాజిక ఆర్థిక స్థితిగతులు సామాజిక భద్రత గూర్చి కూలీలతో చర్చించి గ్రామాలలో పలుకార్యక్రమాలు నిర్వహించారు.16 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ క్రింది డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్లు ,ఆర్‌డిఓలు ,తహసీల్దారుల ద్వారా అందజేయడం జరుగుతుంది అని అన్నారు.అందులో భాగంగా నవాబుపేట తాసిల్దారుకు వినతిపత్రం అందజేశారు.రోజువారీ కనీస వేతనాలు850 రూపాయలు ఇవ్వాలి.ఆరోగ్య భీమా కల్పించి ఈఎస్ఐకి లింక్ చేయాలి.ప్రసూతి సమయంలో నెలకు10,000 రూపాయల చొప్పున,ఆరు నెలలకు గాను50,000 రూపాయలు ఇవ్వాలి.అన్ని రకాల పెన్షన్లు ప్రస్తుత వేతనంతో లెక్క గట్టి నెలకు కనీసం5000 రూపాయలు ఇవ్వాలన్నారు.ప్రమాదవశాత్తు అంగవైకల్యం,మరణాలు సంభవిస్తే 5లక్షలు ఇవ్వాలని పై తెలిపిన న్యాయమైన ప్రధాన ఐదు డిమాండ్లను సాంఘిక భద్రత కోడులో చేర్చి చట్టబద్ధంగా ఇవ్వాలి అని పేర్కొన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో కుటుంబానికి ఒక జాబ్ కార్డు ను సవరించి ఒక వ్యక్తికి ఒక జాబ్ కార్డు ఇవ్వాలి.కుటుంబానికి 100 రోజుల పనిని సవరించి ఒక వ్యక్తికి 200రోజులు పని కల్పించాలి.7వ పే కమిషన్ సూచన మేరకు రోజువారి కూలీ 850 రూపాయలు ఇవ్వాలి. దరఖాస్తు చేసిన 15 రోజుల్లో పని కల్పించాలి పని చేసిన15 రోజుల్లో కూలి డబ్బులు చెల్లించాలి. పని ప్రాంతంలో సౌకర్యాలు కల్పించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలోతెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ సభ్యులు కోస్గి శంకర్ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు యూనియన్ మహిళా కార్యకర్త పి.భువనేశ్వరి పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ప్రశాంతత

- బాదేపల్లి హైస్కూల్లో వాలీబాల్ అండర్ 17 పోటీలు
- నవాబ్ పేట్ జట్టు ద్వితీయ బహుమతి

నవతెలంగాణ -నవాబ్‌పేట

క్రీడలతోనే మానసిక ప్రశాంతతనని పాఠశాల పీడీ నవీన్ కుమార్ తెలిపారు.బాదేపల్లి హైస్కూల్లో జరిగిన వాలీబాల్ మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి పోటీలో 17 సంవత్సరాలు విభాగంలో నవాబ్ పేట్ జట్టు ద్వితీయ బహు మతిని అందుకున్నారని తెలిపారు.పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయుల బృందం మండల ప్రజాప్రతినిధులు తదితరులు అభినందించారు.విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు.



సబ్సిడీ పత్రాల పంపిణీ

నవతెలంగాణ- నవాబ్ పేట



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా గ్యాస్ సిలిండర్లకు 500సబ్సీడీ ఇస్తామని హామీ ఇచ్చిన సందర్భంగా మండల పరిధిలోని గురుకుంట గ్రామ పంచాయితీలో లబ్ధిదారులకు 500సబ్సీడీ పత్రాలను కాంగ్రెస్ యువత అధ్యక్షుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు నిష్పక్షపాతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సరైన లబ్ధి దారులకు సంక్షేమ పథకాలు అందేవిధంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పకడ్బందీగా ప్రతిపాదన సిద్ధం చేసుకోవాలి తెలిపారని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపాల్టీల్లో

అవినీతి జలగలు

- నాగర్‌కర్నూల్‌లో మున్సిపాల్టీలో రూ. కోటీ స్వాహ
- మహబూబ్‌నగర్‌లోనూ.. కోటీ 50 లక్షలు రూపాయల అవినీతి
- ముడపులు ముట్టనది అనుమతులు లేవు
- పట్టించుకోని పై అధికారలు
- ఆగ్రహంలో బాధితులు
- అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి : సీఐటీయూ జిల్లా ప్రదాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి
- సొమ్ము రికవరీ చేస్తాం : నాగర్‌కర్నూల్ మున్సిపల్ కమిషనర్

2021 జనవరి నుండి 2024 ఆగస్టు వరకు నాలుగు సంవత్సరాల నుంచి విధులకు రాని మున్సిపల్ ఉద్యోగస్తులను విధులకు వచ్చినట్లు రికార్డులు తారుమారు చేసి వారి పేరుమీద వేతనాలు డ్రా చేసి రూ. కోటీ 10 లక్షలు తన వ్యక్తిగత ఖాతాలకు మళ్లించారు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి. జీతాల చెల్లింపులో పై అధికారి పర్యవేక్షణ ఉన్నా... తనకున్న సాంకేతిక పరిజ్ఞానంతో రెండో వ్యక్తికి తెలియకుండా మున్సిపల్ నిధులు స్వాహా చేశారు. స్వాహ చేసింది మున్సిపల్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మాత్రమే. ఇతనికి ఈ కార్యాయలయం నుంచి ఎవరెవరు సహకరించారో విచారణలో బయట పడాల్సింది. మహబూబ్‌నగర్ మున్సిపాల్టీలో కోయనగర్ సమాఖ్యలో ఆర్పీ1.40 కోట్లు పక్కదారి పట్టించారంటే మహిళా సంఘాల నిర్వహణ ఆడిటింగ్ ఎంత లోపబూయిష్టంగా ఉందో మనకు తెలుస్తోంది. కొందరు ఆర్పీలు సంఘాల పొదుపు డబ్బు, స్త్రీనిధి వాయిదాల సొమ్ము కాజేసినట్లు వెలుగులోకి వచ్చింది. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పలు కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ మున్సిపాల్టీలో 164 మంది ఔట్ సోర్సింగ్ పరిధిలో పనిచేస్తున్నారు. ప్రతి నెల 20 మందికి పైగానే విధులకు హాజరు కారు. జీతాల చెల్లింపు సమయంలో ఎవరెవరికి వేతనాలు ఇవ్వాలనే లిస్టును తయారు చేస్తారు.లిస్టులో యదావిధిగా విధులకు రాని వారి పేర్ల దగ్గర ఆబ్సెంట్ వేస్తూనే మొత్తం జీతాల లెక్కింపులో మాత్రం విధులకు హాజరు కాని వారి పేర్లతో నిధులు డ్రా చేశారు. డ్రా చేసిన డబ్బులను తన వ్యక్తి గత ఖాతాలకు మళ్లించారు. ఈ ఘటనకు పాల్పడిన అల్లం రమేష్ పేరు మీద రెండు ఖాతాలు అల్లం సంతోష్ పేరు మీద ఒక ఖాతా తెరిచి నిధులు ఆ ఖాతాలోకి రూ. 1.10 కోట్లు వేశారు. ఇలా నాలుగేళ్లపాటు చేశారంటే మున్సిపల్ సిబ్బంది సహకారం లేకుండా చేయడం సాధ్యం కాదనే ఆరోపణలు వస్తున్నాయి. ఈనాలుగు ఏండ్ల కాలంలో ముగ్గురు కమిషనర్లు మారారు. సిబ్బంది సైతం బదిలీ అయ్యారు.తాజాగా ఈ అవినీతి బయట పడటంతో ఎంత మంది ప్రమేయం ఉందో విచారణ ద్వారా బయట పడే అవకాశాలున్నాయి. ఇక మహబూబ్‌నగర్ మున్సిపాల్టీలో సైతం ఇటువంటి ఘటనే జరిగింది. పట్టణ పరిధిలోని కోయనగర్ సమాఖ్యలో రిసోర్స్ పర్సన్ మహిళా సంఘాల నుండి వచ్చిన సంఘాల పొదుపు డబ్బు, స్త్రీని రుణ వాయిదాల మొత్తం వసూలు చేసి రూ. కోటీ 45 లక్షలు పక్కదారి పట్టించారు. ఇంత జరుగతున్నా.. మున్సిపల్ అధికారి కలెక్టర్ గాని చర్యలకు దిగకపోవడం దారుణమని పలు ప్రజా సంఘాలు విమర్శలు వ్యక్త చేస్తున్నాయి.

ఉమ్మడి జిల్లాలో 19 మున్సిపల్ కేంద్రాలున్నాయి. మహబూబ్‌నగర్, జడ్చర్ల,భూత్పూరు,కొత్తకోట, వనపర్తి,పెబ్బేరు, ఆత్మకూరు, అమరచింత, గద్వాల,అయిజ,అలంపూర్,వడ్డెపల్లి,నారయణపేట,కోస్గీ,మక్తల్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్‌లు మున్సిపాల్టీలుగా మార్చారు. మున్సిపాల్టీలు అనగానే అవినితి అడ్డాగా మారాయి. ఇంటి నిర్మాణ ప్లాను, జనన, మరణ ధృవీకరణ పత్రాలు ఇంటినెంబర్లు పేరు మార్చడానికి ముడుపులు ముట్టనిదే పనులు జరగువు. రెవెన్యూ సెక్షన్ కొలతలు వేస్తారు వారు కూడా డబ్బులు వసూలు చేస్తారు. ప్లాన్ ప్రకారం ఇల్లు లేకుంటే ముడుపులు చెల్లించాల్సిందే. దీంతో ప్రతి వినియోగ దారుడి దగ్గర డబ్బులు వసూలు అక్రమంగా ఉన్న నిర్మాణాలను సక్రమంగా ఉన్నాయని ధృవీకరణ పత్రాలు ఇస్తున్నారు. ఇదంతా పై అధికారులకు తెలిసినా.. తెలియనట్లుగా ఉంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.


అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



మున్సిపాల్టీలో జరుగుతున్న అవినీతి అక్రమాలను నియంత్రించడంలో పై అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు. ముఖ్యంగా మహిళలను బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన మహిళా గ్రూపుల నుండి వసూలు చేసిన డబ్బులు కాజేయడం దారుణం.ఇలాంటి విషయాలలో కమిషనర్‌తో పాటు కలెక్టర్ స్పందించి బాద్యులపై చర్యలు తీసుకోవాలి.

నల్లవెల్లి కురుమూర్తి,
సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదిర్శ, మహబూబ్‌నగర్

వాడుకున్న సొమ్ము రికవరి చేస్తున్నాం.



నేను ఇక్కడికి వచ్చి ఆరు నెలలు అయ్యింది. నాకు కూడా మొదట అర్థం కాలేదు. ఒక ఉద్యోగి నాకు ఇంకా జీతం రాలేదని అడగగా నాకు అనుమానం వచ్చి ప్రాథమిక విచారణ చేయించాను. అప్పుడు కొంత మంది విధులక రాని రోజు జీతాలు తీసుకున్నారని తేలడంతో మొత్తం విచారణ చేయగా రూ. 1.10 కోట్లు అల్లం రమేష్ అనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి తన వ్యక్తి గత ఖాతాలోకి మళ్లించాడని బయట పడింది. ఈ విషయం రాష్ట్ర కేంద్రానికి నివేదిక ఇచ్చాం. అక్కడి నుండి ఆదేశాలు రాగానే చర్యలు తీసుకుంటాం. ముందు అతను తన ఖాతాలోకి మళ్లించిన డబ్బులను రికవరి చేసే పనిలో ఉన్నాం.

నరేష్ బాబు కమిషనర్, నాగర్‌కర్నూల్ మున్సిపాల్టీ

మన పిల్లలకు విద్య అనే ఆయుధాన్ని అందిద్దాం: ఎమ్మెల్యే

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



మన పిల్లలకు విద్య అనే ఆయుధాన్ని అందిద్దామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ ఫంక్షన్ హాలులో , మిల్లీ మహాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఆల్ ఇండియా మిల్లీ తాలిమి కాన్ఫరెన్స్‌కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఒక మహిళ విద్యావంతురాలు అయితే, ఒక కుటుంబం లోని వాలందరూ కూడా విద్యా వంతులుగా మారుతారని ,అందుకే ఆడ పిల్లలకు విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య అనేది ఆయుధం లాంటిదని, వారికి జీవితాంతం రక్షణగా ఉంటుందన్నారు.ప్రపంచంలో ఎక్కడైనా మెరుగైన జీవనోపాధి పొందవచ్చు అని ఆయన చెప్పారు. గతంలో మహబూబ్ నగర్ జిల్లా వలసల తోటి, లేబర్ పనులు చేస్తూ జీవనం సాగించే వారని, కానీ, సమాజం మారిందన్నారు. మనం కూడా మారాలని , ఇప్పుడు పూర్తిగా మహబూబ్ నగర్ రూపురేఖలు మార్చాల్సిన అవసరం ఉందని, అందుకే మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 23 న మహబూబ్ నగర్ జిల్లా లో అడ్వాన్స్ ట్రేనింగ్ సెంటర్ (ఐటిఐ) కళాశాల కు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేత శంకు స్థాపన చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఐటిఐ కళాశాలలో నూతనంగా ఆరు గ్యారెంటీ కోర్సులను ప్రారంభిస్తున్నామన్నారు. ఇక్కడ శిక్షణ పూర్తి చేసిన వారిని కంపెనీలు వరుసలో నిలబడి ఉద్యోగాలు ఇస్తారని ఆయన చెప్పారు. మన మహబూబ్ నగర్ నియోజకవర్గం లో 200 మంది నిరుపేద విద్యార్థులకు మెడికల్ ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ లో నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ ఇప్పిస్తున్నామని, ఎవరైనా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రభుత్వ ఇంజనీరింగ్ లేదా మెడికల్ కాలేజీ లో ఉచితంగా సీట్లు పొందే అవకాశం ఉంటుంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మహ్మద్ జహీరొద్దిన్, తఫీసీర్ , రియాజ్, సమీర్ అహ్మద్ సిద్దిఖీ, ఎగ్బాల్, షాహీన్ ఎడ్యుకేషనల్ గ్రూప్ అధినేత అబ్దుల్ ఖదీర్, కరీం, అబ్దుల్ ఖాదర్, తఖీ తదితరులు పాల్గొన్నారు.

తారు రోడ్లుగా మారనున్న పంచాయితీ రోడ్లు

- 7 రోడ్ల నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు
- పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నా..
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి

నవతెలంగాణ జడ్చర్ల



జడ్చర్ల నియోజకవర్గంలోని పంచాయితీరాజ్ శాఖకు చెందిన ఏడు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం మట్టి, కంకర రోడ్లుగా ఉన్న రోడ్లను ఈ నిధులతో తారురోడ్లుగా మార్చనున్నామని చెప్పారు.ఈ విషయంగా గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కొత్తగా బీటీ రోడ్డు నిర్మాణాలు మంజూరైన రోడ్ల వివరాలను ఎమ్మెల్యే వివరించారు. నిధులు మంజూరైన 7 రోడ్లలో రెండు రోడ్లు బాలానగర్ మండలంలో ఉండగా మిగిలిన రోడ్లు నియోజకవర్గంలోని ఇతర మండ లాల్లో ఉన్నాయని చెప్పారు.నవాబుపేట మండల పరిధిలో కొల్లూరు ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి మండల శివార్ల లోని దేపల్లి వరకు ఉన్న 5కి.మీ. రోడ్డు నిర్మాణానికి రూ.4.15 కోట్లు మంజూరు కాగా, బాలానగర్ మండల పరిధిలోని మోతీ ఘనపూర్ నుంచి రాయికల్ వరకూ ఉన్న 3 కి.మీ.రోడ్డు నిర్మాణానికిరూ.2.40 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. గంగాధరపల్లి నుంచి రామేశ్వరం దేవాలయం వరకూ ఉన్న 2 కి.మీ.రోడ్డు నిర్మాణా నికి రూ.1.55 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. జడ్చర్ల మండలంలోని కిష్టారం నుంచి అంబట్‌పూర్ వెళ్లే 2 కి.మీ.రోడ్డుకు రూ.1.55 కోట్లు మంజూరు కాగా రాజాపూర్ మండంలోని మైమస్మకుంట నుంచి కేశ్యానాయక్ తాండాకు వెళ్లే 1.20కి.మీ.రోడ్డుకు రూ.90 లక్షలు మంజూరు అయ్యాయని చెప్పారు. ఉర్కొండ మండలంలోని రాచాల పల్లి నుంచి మాదారం వెళ్లే 3 కి.మీ.రోడ్డుకు రూ.2 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే గతంలో తాను ప్రజాహిత పాదయాత్ర చేసిన సమయంలో మిడ్జిల్ మండలం లోని సింగందొడ్డి లక్యానాయక్ తాండా రోడ్డు అత్యంత దారుణంగా ఉండటంతో పాదయాత్ర కూడా చేయలేక ఇబ్బంది పడ్డానని, ఆ తరుణంలోనే తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చానని గుర్తు చేసారు. తాను ఇచ్చిన మాట ప్రకారంగానే సింగందొడ్డి నుంచి లక్యాతాండా మీదుగా నాయకునితాండా వరకూ ఉన్న 3 కి.మీ.రోడ్డు నిర్మాణానికి రూ.2.45 కోట్లు మంజూరు చేయించానని అనిరుధ్ రెడ్డి వివరించారు. కాగా ఈ 15 కోట్ల రుపాయల నిధులతో నియోజకవర్గంలో 19.20 కి.మీ.రోడ్లు బాగుపడనున్నాయని పేర్కొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి ఇందిర, ఇతర జిల్లా అధికారులు, కలెక్టోరేట్ సిబ్బంది, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నకల్ కృష్ణయ్య,ప్రధానకార్యదర్శి ఎర్ర నరసింహ, కోశాదికారి లో కె.సంతోష్ కుమార్, సభ్యులు యాదయ్య,రమేష్, చంద్రయ్య పాల్గొన్నారు.





జడ్చర్ల:వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని జడ్చర్ల పట్టణంలోని పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో ఆయన చిత్రపటానికి బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో, సురభి విజయ్‌కుమార్, గోనెల రాధాకృష్ణ భీమ్రాజ్, గోపాల్, ,సురభి రఘు, శివశంకర్, వెంకటేష్,రాములు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ : జిల్లా కేంద్రంలోని డిఐజి కార్యాలయంలో ఆదికవి శ్రీ వాల్మీకి చిత్ర పటానికి డిఐజి ఎల్ఎస్ చౌహాన్ పులమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్ కుమార్, శ్రీనివాసులు,వర్టికల్ సుదర్శన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు అభినంధనలు

నవాబ్ పేట : నవాబ్ పేట్ మండల పరిధిలో నూతన 2024డీఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి నాగ్య నాయక్ కు జాయినింగ్ రిపోర్ట్‌ను అందించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి నాగ్యనాయక్ నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో చదివే విద్యార్థులు పేద విద్యార్థులు కాబట్టి వారికి నాణ్యమైన విద్యను అందించడంతోపాటు,క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందించి ఆ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు.కార్యక్రమంలో పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణయ్య, పీఆర్టీయూ తెలంగాణ నవాబ్‌పేట్ అధ్యక్షులు యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్,మండల అసోసి యేష్ అధ్యక్షులు మల్లికార్జున రాజు,సీఆర్పీ జనార్దన్, సీనియర్ నాయకులు ఉన్నారు.

సహాయ ఫౌండేషన్ నియోజకవర్గ అధ్యక్షులుగా శ్రీనివాస్

నవతెలంగాణ- జడ్చర్ల



సహాయ ఫౌండేషన్"జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షులుగా జడ్చర్ల మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన "శ్రీనివాస్ ముది రాజ్‌ను అధ్యక్షులుగా నియమిస్తూ అధ్యక్షులు "టంకరి శివప్రసాద్ యాదవ్" నియామక పత్రం అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన "శ్రీనివాస్ ముదిరాజ్ " మాట్లాడుతూ "సహాయ ఫౌండేషన్"ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా నాలుగు రాష్ట్రాలలో సేవలు అందించడం జరుగు తుందన్నారు. ఎవరు అత్యవసర పరిస్థితులలో రక్తం దొరకక చనిపో కూడదన్న ఉద్దేశంతో ప్రారంభించి ఎన్నో వేల మందికి రక్త దానాలు, తెల్ల రక్త కణాలు, ప్లాస్మాలు, ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించా మన్నారు.సహాయ ఫౌండేషన్‌లో నన్ను సభ్యులుగా నియమించడం నాకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.

పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నఫిజు రియంబర్స్‌మెంట్ స్కాలర్షిప్లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. గురువారం నాన్న పట్టు కో జిల్లా కేంద్రంలో స్థానిక ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో పత్రికా సమా వేశం నిర్వహించారు వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెండిం గ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ ను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్ ,లక్ష్మణ్ ,జిల్లా ఉపాధ్యక్షుడుపవన్, జిల్లా నాయకులు.సురేష్,రాజేష్, చిరంజీవి. తదితరులు పాల్గొన్నారు

ఇక ఈ శిక్ష ఎవరికీ వొద్దు

అండా సెల్లులో ముగింది సాయిబాబా కాదు
ప్రజాస్వామ్య ఆయువు పట్టైన ధర్మచక్రం ఒరిగింది
అజ్ఞానాంధ నిశీథిలో అలమటించే జీవన్మృతుడు
తరతరాలుగా సంతరించుకున్న నాగరికంలో అనాగరికం
కక్షపూరిత ఉన్మాద శిక్షల అరాచకం నిశ్చేష్టగా
మిగిలిన రాజ్యాంగ దీపస్తంభం -
భరత భూమి ధర్మశాసనం
నిద్రాణ ముద్రలో పతనమైన న్యాయా న్యాయాల వివేచన
తేలని నేరారోపణ-దశాబ్దాకాల నరకయాతన
ఎవరు బాధ్యులు ? ప్రభుత్వాలా ? న్యాయశాస్త్రకోవిదులా ? ?
తేల్చే వారెవరు ? పాపభారాన్ని మోసేదెవరు ?
అంగవైకల్యం జయించిన ధీరోదాత్త సాయిబాబా మనో స్థైర్యం
మనోవైకల్యం పాలైన ఒక మేధావి జీవన తత్వం
నిరంకుశ వ్యవస్థ స్వీకరించని మేధో పరిమళం
అరణ్య రోదనలైన నిస్సహాయ ఆదివాసుల వేదనలు
అతని మనోగతాన్ని కలచివేసిన బాధాతప్త హృదయం
మనిషి - మనిషి కోసమే బ్రతకాలన్న "సాయి" జీవనవేదం
మనుషులందరికీ అదొక దిశా నిర్దేశ వేదాంతం .



(ప్రొఫెస్సర్ సాయిబాబా మరణం (హత్య?)నేపథ్యం)

కె . లక్ష్మణ్ గౌడ్ 9704930509

ఆర్థిక బలోపేతం కోసమే 'మహిళా శక్తి'

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ-వనపర్తి

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే మహిళా శక్తి కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో బ్యాం కర్లు, మెప్మా అధికారులతో మహిళా శక్తి పథకం యూనిట్ల లక్ష్యం, బ్యాంక్ లింకేజీలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమంలోని 13 రకాల యూనిట్ల గ్రౌండింగ్ 100శాతం పూర్తయ్యేలా అధికారులు కృషి చేసి ఇందిరా మహిళా శక్తి పథకం లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా గ్రూప్ యూనిట్లు అదేవిధంగా వ్యక్తిగత యూనిట్లు సంబంధిత బ్యాంకుల సహకారంతో మంజూరు చేయించి లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. బ్యాంకర్లు జాప్యం చేయకుండా విరివిగా రుణాలు అందించాలని సూచించారు. సమావేశంలో జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ బాలరాజు, వనపర్తి మునిసిపల్ కమిషనర్ పూర్ణచందర్, టీఎంసీ లు, ఆర్పీ లు, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్



చదువుతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎం.శ్రీదేవి విద్యార్థులకు సూచించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యం లో గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం పీఎస్‌సింధుజ కోచింగ్ సెంటర్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బాల్య వివాహ నిరోధక, బాల కార్మిక చట్టాల గురించి వివరించారు. నేటి యువత ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసై తల్లిదండ్రుల నుండి డబ్బులు తీసుకొని పోగొట్టుకుంటున్నారన్నారు. విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎస్.లక్ష్మి, లోక్ అదాలత్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది అశ్విని, స్వప్న, విజయరాణి, తదితరులు పాల్గొన్నారు

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించండి

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



వనపర్తిలో వినతి పత్రం ఇస్తున్న అంగన్‌వాడీ సంఘం నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట అంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమోషన్ పొందిన మినీ అంగన్‌వాడీ టీచర్లు బకాయి వేతనాలు చెల్లించాలంటూ గురువారం తెలంగాణ అంగన్‌వాడీటీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో వనపర్తి ప్రాజెక్టు సీడీపీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాలో పుట్ట ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ దశల వారి పోరాటాల ఫలితంగా మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2024 జనవరి నెలలో ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. మినీ అంగన్‌వాడీలకు ప్రమోషన్ కల్పించినా ఐదు నెలలుగా పాత వేతనాలే చెల్లిం చిందన్నారు. వెంటనే బకాయి పడ్డ ఐదు నెలల వేతనాలు చెల్లించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, హెల్పర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నారాయణమ్మ, ప్రాజెక్టు అధ్యక్షురాలు జి.జ్యోతి, ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి సుమతి, మినీ అంగన్వాడీ టీచర్స్ ఎం.కవిత, ఈ. లక్ష్మి, ఆర్.నేత, పుష్పలత, ఆర్. చంద్రకళ, కే.సరిత, పి.లక్ష్మి, పి.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు: పట్టణంలోని సీడీపీఓ కార్యాలయం ఎదుట తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం 2024 జనవరిలో మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసినా ఆర్థిక శాఖలో అప్‌డేట్ కాలేదదని మార్చి, ఏప్రిల్, జూలై ,ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో మినీ టీచర్ వేతనాలే చెల్లించారన్నారు. దీంతో మినీ అంగన్వాడీ టీచర్లు హెల్పర్ విధులు నిర్వహిస్తూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. వెంటనే హెల్పర్ పోస్టులు భర్తీ చేయాలని పెంచిన బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి రాధ, పెబ్బేర్ ప్రాజెక్ట్ నాయకులు సంగీత, చరిత, శాంతమ్మ, వరలక్ష్మి, గంగమ్మ కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఘనపూర్ మండలం మామిడిమాడి గ్రామంలో గురువారం నిర్వహించిన ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముదిరాజ్ కమిటీ భవన నిర్మాణం కోసం రూ.4.5 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ముదిరాజ్‌లకు అండగా ఉంటానన్నారు. అనంతరం ఆయన ఇటీవల షాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్, మాజీ జెడ్పీటీసీ సామ్యానాయక్, కృష్ణయ్య, బాల ఆంజనేయులు గౌడ్, మన్నెం గౌడ్, లక్ష్మయ్య, కృష్ణయ్య, మహేష్, తదితరులు ఉన్నారు.

నూతన ఉపాధ్యాయులకు ఘనస్వాగతం



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలంలో కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులు జాస్మిన్, భాగ్యలక్ష్మి, ఓంకార్, అనూష, రెహ్మాన్‌లకు టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గురువారం ఎమ్మార్సీ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి జయరాములు చేతుల మీదుగా వారిని సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నిబద్ధతతో, ఆకర్షణీయమైన బోధనా పద్ధతులతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఎంఈఓ జయరాములు మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకుడు చెన్న కేశవులు, మండల గౌరవాధ్యక్షుడు బుసి రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహా, ఉపాధ్యక్షుడు చిన్నస్వామి, వెంకటేష్, ఆంజనేయులు, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తుల బైండోవర్

నవతెలంగాణ -ఆత్మకూరు

తాసిల్దార్ కార్యాలయంలో గురువారం డీటీ ప్రసాద్ ఎదుట ఖానాపురం గ్రామానికి చెందిన ఇద్దరిని బైండోవర్ చేసినట్లు ఎస్సై నరేందర్ పేర్కొన్నారు. ఖానాపురం గ్రామానికి చెందిన లంకల ఆంజనేయులు, కురువ జయరాములు పై గతంలో భూవివాధంపై కేసులు నమోదైనా వారు తరచూ గొడవ పడడంతో డిప్యూటీ తాసీల్దారు ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని మేడపల్లి గ్రామ శివారులోని జూరాల కెనాల్‌లో బ్రిడ్జి దగ్గర గుర్తుతెలియని శవం లభ్యమైనట్లు ఎస్సై నరేందర్ తెలిపారు. గ్రామ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం గురువారం ఉదయం కెనాల్‌లో ఓ వ్యక్తి చనిపోయి ఉండటాన్ని చేపల వేటకు వెళ్లిన వ్యక్తి సమాచారం ఇచ్చారన్నారు. మృతుడి వయస్సు 35 నుంచి 40 సంవత్సరాలు ఉండవచ్చని, మృత దేహంపై ఆకుపచ్చ రంగు టీ షర్టు, ముదురు ఆకుపచ్చ రంగు ఫుల్ డ్రాయర్, ఆకుపచ్చ రంగు పూల డిజైన్ అడ్డపంచ, కుడి చేతికి పసుపు రంగు దారం ఉందన్నారు. నీటి ప్రవాహానికి కాల్వలో కొట్టుకొని వచ్చినట్లు తెలిపారు. గ్రామ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రతి మండలంలో గ్రంథాలయం: మంత్రి జూపల్లి

నవతెలంగాణ-వనపర్తి

ప్రతి మండలంలో పండుగ వాతావరణంలో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కృష్ణారావు అన్నారు. గురువారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లంకల గోవర్ధన్‌సాగర్ ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు, సంస్కృతితో పాటు ధైర్య సాహసాలకు గ్రంథాలయాలు ఎంతో తోడ్పడతాయన్నారు. తాను గ్రాడ్యూవేట్ పూర్తి చేయడానికి హైదరాబాద్‌లోని అఫ్జల్‌గంజ్ లోని స్టేట్ లైబ్రరీ ప్రధాన కారణమన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యాభ్యాసం లేనందున విద్యార్థులు చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు చదువుతో పాటు ఆటలాడడం వల్ల నైపుణ్యం, ధైర్య సాహసాలు వస్తాయన్నారు. వనపర్తి జిల్లాలో ప్రతి మండలంలో గ్రంథాలయాల ఏర్పాటుకు తాను నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రంథాల యంలో తెలుగు, ఆంగ్ల పత్రికలు ఉండాలని వాటితో పాటు ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను ఉంచాలని సూచించారు. గత ప్రభుత్వం దాదాపు 8 లక్షల కోట్లు అప్పు చేసి వెళ్లిందని వాటికి ప్రతి నెల వడ్డీ చెల్లించేందుకు రూ.5 వేల కోట్లు అవసరం అవుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ చదువుల పర్తిగా పేరుగాంచిన వనపర్తి జిల్లాలో విద్యార్థులను ఉద్యోగ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి గ్రంథాలయాలను బలోపేతం కోసం రూ.కోటి మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత గ్రంథాలయ చైర్మన్‌పై ఉందన్నారు. వనపర్తి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని, నల్ల చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని, జిల్లా ప్రజలు సాయంత్రం పూట ఆహ్లాదం కోసం ఒక బోట్ మంజూరు చేయాలని మంత్రిని కోరారు. గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ మనిషి మనో విజ్ఞానానికి గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

అంతకుముందు రాష్ట్ర గ్రంథాలయ అధ్యక్షుడు రియాజ్ గోవర్ధన్ సాగర్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

నల్లచెరువులో చేప పిల్లల విడుదల

జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక నల్ల చెరువులో మంత్రి జుపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి 70 వేల చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, జిల్లా మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, గ్రంథాలయ కార్యదర్శి మనోజ్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

పానగల్: రైతుల సంక్షేమమే లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మహబూబ్ సుభాని దర్గాను సందర్శించి మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ ద్వారా మంజూరైన రూ.కోటితో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. అందులో భాగంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 4వేల ఇందిర్మ ఇండ్లు మంజూరు చేశారన్నారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రం థాలయ చైర్మన్ సాగర్, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ..

వీపనగండ్ల: మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో గురువారం జరిగిన మాజీ ఉప సర్పంచ్ సగనమోని రాముడు రాదమ్మల కుమారుడు ఓమేష్, బండారు రాజేంద్ర గౌడ్ రజితల కుమారుడు సందీప్‌గౌడ్ వివాహ వేడుకలకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కృష్ణారావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి వెంట ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనుంజయుడు, మీసాల మోహన్, రామ్‌రెడ్డి, చిన్నారెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు బస్వరాజ్ గౌడ్, వెంకట్‌రెడ్డి, బి.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

భావితరాలకు ఆదర్శం వాల్మీకి జీవితం

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి

రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జీవన విధానం భావితరాలకు ఆదర్శనీయమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసీలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో కలెక్టర్ ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి పాల్గొని మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్ప్రవర్తన, సన్మార్గంలో నడవడిక మొదలు పెడితే మహర్షులవుతారని వాల్మీకి జీవితం ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ రామాయణ గ్రంథాన్ని రచించిన వాల్మీకి ఆదర్శనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, వాల్మీకి కుల స్తులు, ప్రజా సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

వనపర్తి రూరల్ : పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో వాల్మీకి విగ్రహ ఏర్పాటు కోసం గురువారం ఎమ్మెల్యే మేఘారెడ్డి భూమి పూజ చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బలిజపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పాల్గొని వాల్మీకి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శనీయమన్నారు. సామాజిక రుగ్మతలను తొలగించి అస మానతలు లేని సమాజాన్ని అందించినప్పుడే వాల్మీకికి ఘననివాళులన్నారు.



వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు: పట్టణంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు విజయ్ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, డైరెక్టర్ రామన్ గౌడ్, మాజీ డైరెక్టర్ రాములు,ఆశన్న నాయుడు,శేఖర్,భగవంతు నాయుడు, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు మండలం తిప్పాయపల్లె గ్రామంలో గ్రామ వాల్మీకి సంఘం నాయకుడు వీరస్వామి నాయుడు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం: మండల కేంద్రంతో పాటు అజ్జకోలు, దుప్పల్లి, తిర్మలాయపల్లె ఆయా గ్రామాల్లో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్రహాం లింకన్, ఆయా పార్టీల నాయకులు, వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు పట్టణంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఆలయంలో సంఘం నాయకులు పట్టణ ప్రముఖులతో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి , మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ అశ్విని కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవి కుమార్ యాదవ్, పట్టణ వాల్మీకి సంఘం అధ్యక్షుడు కావలి వెంకటన్న, జనరల్ సెక్రెటరీ కొత్త బోయ శేఖర్, రఘు, సూరి ,బాలకృష్ణ, రాజు, మన్యం, నవీన్, శివ, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



ఆత్మకూరులో మున్సిపల్ చైర్‌పర్సన్..

దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలి

• రైతాంగ సమితి రాష్ట్ర నాయకుడు వెంకటయ్య

నవతెలంగాణ-పెబ్బేరు

వర్షాలు, ఈదురు గాలులకు నేలకొరిగిన వరి పంటలకు పరిహారం చెల్లించాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర నాయకుడు జక్కుల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వైశాఖపూర్, రాంపురం గ్రామాల్లో దెబ్బతిన్న వరి పంటలను ఆయన పరిశీలించి మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న గాలి వర్షానికి వరి పంట నేలకొరిగిందన్నారు. దీంతో వేల పెట్టుబడి పెట్టి సాగు చేసిన వరి పంట దెబ్బతినడంతో రైతులకు పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం వెంటనే నేలవాలిన వరి పంటలను పరిశీలించి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా అమలు చేయాలని, బీమా ప్రీమియం రెండు ప్రభుత్వాలు కలిసి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకటేష్, తుకారాం చెన్నరాయుడు, రైతులు కురువ బాలస్వామి, బడుదల లక్ష్మణ్, జక్కుల కాశన్న, గొల్ల రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఐమాస్ట్ లైట్లు ప్రారంభం

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో బస్టాండ్ చౌరస్తా, జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల చౌరస్తా దగ్గర రూ.4 లక్షలతో వ్యయంతో ఏర్పాటు చేసిన ఐ మాస్ట్ లైట్లను బుధవారం రాత్రి మాజీ సర్పంచ్ మౌలాలి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మయ్య గ్రామస్తులు ధనుంజయుడు, మీసాలమోహన్, చిన్నారెడ్డి, రామచంద్రయ్య గౌడ్, రవి, మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలం దుప్పల్లి, కొత్తకోట మండల కేంద్రంలో గురువారం ఎస్‌పీసీఓ సౌజన్యంతో ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో కళాకారులు సర్ల మాధురి, టంకర శ్రీనివాస్ తదితరులు హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్జీఓ పిఎం ఉదయ్ కుమార్,ఓఆర్డబ్ల్యు కళావతి,సుప్రియ, కళాజాత బృందం సభ్యులు చెన్నయ్య,వెంకటేష్,జాన్షియాదయ్య తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి: కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో వేగం పెంచాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్లో రోడ్లు భావనల శాఖ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్‌తో పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. మదనాపూర్ వంతెన పనులు, కేడిఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో వసతి గృహాల ఏర్పాటుకు సంబంధించిన మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వనపర్తి బైపాస్ రోడ్డు, వనపర్తి పట్టణంలో రోడ్డు విస్తరణ, ఘనపూర్ రోడ్డు, పెబ్బేరు రోడ్డు, పాన్గల్ రోడ్డు విస్తరణపై సమీక్ష నిర్వహించారు. పాన్గల్ రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణ పై చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలు చేసిన వారికి నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.

ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

బాలల సంరక్షణ, మహిళా శిశు సంక్షేమ అధికారుల సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించడం, బాలలను పనిలో పెట్టుకుని కార్మికులుగా మార్చడం వంటి చర్య లకు పాల్పడేవారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాల ని యంత్రణకు గ్రామ స్థాయిలో గ్రామీణ స్థాయి బాలల సంరక్షణ కమిటీ (వీసీపీసీ), మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి వారం ప్రత్యేకా ధికారులు, కార్యదర్శులతో అంగన్వాడీలు వీసీపీసీ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. అక్టోబర్ చివరి వారంలో "చైల్డ్ మ్యారేజ్ ప్రెవెన్షన్ వీక్" సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బాలల సంరక్షణ హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ '1098పై ప్రజల్లో అవగాహణ కల్పించాలన్నారు.

దత్తత మాసంగా..

నవంబర్ నెలను దత్తత మాసంగా ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎవరైనా పిల్లల్ని దత్తత తీసుకోవడానికి ఇష్టపడుతున్నట్లయితే జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి సురేందర్ 9966493474 ను సంప్రదించాలని తెలిపారు. కారా(సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ) వెబ్సైటు ప్రక్రియ ద్వారా దత్తత తీసుకోవచ్చన్నారు.

భవనాన్ని వినియోగంలోకి తేవాలి

నూతనంగా నిర్మించిన వనపర్తి సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. గురువారం మర్రికుంట మెడికల్ కళాశాల వద్ద రూ. 2.6 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి పరిశీలించారు. భవనం వినియోగంలోకి తీసుకురావడానికి గల ఇబ్బందులపై కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు పాత ఎస్టీఓ కార్యాలయం వద్ద ఉన్న మందుల నిల్వ కేంద్రాన్ని, బాల సదనం భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి మౌలిక వసతులను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆయాశాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



31లోగా కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను అందించాలి : కలెక్టర్

నవతెలంగాణ-కందనూలు

ఖరీఫ్ 2023-24 సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను(సీఎంఆర్) ఈనెల 31లోగా అందించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సీతారామారావుతో కలిసి సివిల్ సప్లైస్ అధికారులు, రైస్ మిల్లర్లతో ఖరీఫ్(2023-24)కి సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ బకాయిలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31లోగా పెండింగ్‌లో వున్న సీఎంఆర్ బియ్యాన్ని అందించకుంటే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, తహసిల్దార్లతో మిల్లులను తనిఖీ చేయించి బ్లాక్ లిస్ట్‌లో ఉంచుతామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కే.శ్రీనివాస్, డీయం సివిల్ సప్లై రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

'లింగ నిర్ధారణ పరీక్షలు చేసే ఆసుపత్రులపై చట్టరీత్యా చర్యలు'

జిల్లా వ్యాప్తంగా ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, ఈ విషయంలో భ్రూణహత్యలు నివారించి ఆడపిల్లలను రక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కలెక్టర్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ లింగనిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం-1994పై అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని ఆస్పత్రుల్లో గర్భిణీలకు పుట్టబోయేది ఆడబిడ్డా, మగబిడ్డా అని తెలుసుకోవడానికి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే అది చట్టరీత్యా నేరమని గుర్తించాలన్నారు. జిల్లాలోని వైద్యులందరికీ గర్భస్థ లింగ నిర్ధారణ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.

పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్‌లు చెల్లించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి.సయ్యద్

నవతెలంగాణ-అచ్చంపేట



పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి.సయ్యద్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో నిరసన వ్యక్తం చేశారు. డిగ్రీ, పీజీ ప్రవేట్ కళాశాల అసోసియేషన్ తరపున నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరేళ్లుగా రూ.8 వేల కోట్లు స్కాలర్షిప్‌లు విడుదల చేయడం లేదని, విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యా ర్థులతో కళాశాల యాజమానులతో కలిసి పోరాడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అచ్చంపేట టౌన్ కమిటీ నాయకులు సుల్తాన్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ప్రైవేట్ పీజీ, డిగ్రీ ప్రవేట్ అసోసియేషన్ యాజమాన్యాలు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పాలియేటివ్ కేర్ దినోత్సవం

నవతెలంగాణ-కందనూలు

జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పాలియేటివ్ కేర్‌లో ప్రపంచ పాలియేటివ్ కేర్ దినోత్సవాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. స్వరాజ్య లక్ష్మి పాలియేటివ్ కేర్‌లో చికిత్స పొందుతున్న పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.రఘు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా. వెంకట్ దాస్, ప్రోగ్రామ్ అధికారులు డా. కృష్ణ మోహన్, డా. శ్రీనివాసులు, డా. దశరతం, డీపీఓ రేణయ్య, రెడ్‌క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి, యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, బ్లడ్ డోనేషన్ కన్వీనర్ రాజ్ కుమార్, మెంబర్ కృష్ణారావు, అసిస్టెంట్ ప్రోగ్రామ్ అధికారి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-ఉప్పునుంతల



మండలంలోని శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారిపై పిరాట్వానిపల్లి స్టేజి స్పీడ్ బ్రేకర్ సమీపంలో ఉదయం 11గంటలకు టూ వీలర్ టీవీఎస్ ఎక్సెల్ పైనుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం లింగాల మండలం కొత్తకుంటపల్లి గ్రామానికి చెందిన రైతు సడమోని మైబు అచ్చంపేట నుండి తన బంధువులైన చిన్నమ్మ అనారోగ్యానికి గురైందని తెలుసుకొని పలకరించడానికి వస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై ప్రయాణిస్తున్న క్రమంలో గుర్తు తెలియని అడవి జంతువు అడ్డు వచ్చి బైకు అదుపుతప్పి కింద పడనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి మైబును అచ్చంపేట ఏరియా ఆస్పత్రికి అంబులెన్స్‌లో తరలించారు.

ఘనంగా కొమురం భీం వర్ధంతి

నవతెలంగాణ-బల్మూరు



కొమురం భీం జీవిత చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలని మండల పరిధిలోని కొండనాగుల ప్రభుత్వ గిరిజన బాలుర వసతిగృహం సంక్షేమ అధికారి రాములు అన్నారు. గురువారం హాస్టల్ ఆవరణలో కొమరం భీం వర్ధంతిని విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



నూతనంగా ఎంపికైన వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎంపికై పదవి బాధ్యతలు స్వీకరించిన గోవర్ధన్ సాగర్‌కు పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి, శుభాకాం క్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, సీనియర్ నాయకులు చంద్రయ్య యాదవ్, వెన్నచెర్ల మాజీ ఎంపీటీసీ రవికుమార్, మాజీ సర్పంచ్ రామంలాల్, కొత్తపేట యువ కాంగ్రెస్ నాయకులు చిత్రనాథ్, మాజీ ఎంపీటీసీ భద్య నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా బాధ్యతగా చేయాలి : ఏఈ

నవతెలంగాణ-తెలకపల్లి



గ్రామాలలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా బాధ్యతగా చేయాలని మిషన్ భగీరథ ఏఈ శివరాజ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలోని రైతు వేదికలో మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి కలుషి తాన్ని తొలగించేందుకు గ్రామ సహాయకులు తగిన నైపుణ్యాన్ని కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, వివిధ గ్రామాల మంచినీటి గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన మట్టి ఇల్లు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని కొత్తయాపట్ల గ్రామంలో మట్టి ఇల్లు వర్షాలకు తడిచి బుధవారం రాత్రి కూలిపోయినట్లు బాధితుడు పవనం రాములు తెలిపారు. ఇంట్లో ఉన్న సామాను, బియ్యం, తదితర వస్తువులన్నీ కూడా పనికి రాకుండా పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎండి. జాంగిర్, సురేష్, బాలచంద్రయ్య, శ్రీశైలం, కృష్ణ, వెంకటేష్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు తో మాట్లాడి ఇల్లు కట్టించేందుకు ప్రయత్ని స్తామని బాధితునికి హామీ ఇచ్చారు.



మహిళా హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత

నవతెలంగాణ-కందనూలు



సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత అన్నారు. గురువారం ఐద్వా రాష్ట్ర నాలుగో మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు దూసుకుపోతున్న నేటి సమాజంలో రాజ్యాంగం కల్పించిన హక్కులు అమలు కావడం లేదని, ఫలితంగా మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అన్ని రంగాలలో మహిళలకు సరైన ప్రాధాన్యతలు ఇవ్వడంలో వివక్షత చూపుతున్నారని, అనేక అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 33శాతం రిజర్వేషన్లు చట్టసభల్లో కల్పించాలని అనేక సంవత్సరాలు పోరాడుతున్న కేంద్ర ప్రభుత్వం అమలు చేసే దానికోసం కృషి చేయడం లేదన్నారు. మహిళల హక్కులను బీజేపీ కాలరాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, జాంగిర్ బి తదితరులు ఉన్నారు.

జిల్లాలో 87 కొత్త పోలింగ్ కేంద్రాలు

- కలెక్టర్ బాదావత్ సంతోష్
- జనవరి 6న తుది ఓటరు జాబితా

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



జిల్లాలో 87 కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025లో భాగంగా కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన, నవంబర్‌లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం, డ్రాఫ్ట్ రోల్ ప్రచురణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై గురువారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సీతారామారావుతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని, అందుకు సంబంధించి మార్పులు, తొలగింపులు కోసం ఈ నెల 29 నుండి నవంబర్ 28 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. డిసెంబరు 24న మార్పులు తొలగింపులు దరఖాస్తులను పరిష్కరిస్తారని, జనవరి 6న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తారని తెలిపారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 11, అచ్చంపేట నియోజకవర్గంలో 61, కొల్లాపూర్ నియోజకవర్గంలో 15 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలను రూపొందించామని తెలిపారు. నాగర్‌కర్నూలు జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలో ప్రస్తుతం 793 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, కొత్తగా ప్రతిపాదించిన 87 పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తం మూడు నియోజకవర్గల పరిధిలో 880 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, తొలగింపులు కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో తహసిల్దారు, ఆర్డిఓ కార్యాలయాలలో, ఓటరు నమోదు అధికారి కార్యాలయాలలో దరఖాస్తులు స్వీకరిస్తారని, **http://voters.eci.gov.in** ఆన్‌లైన్ ద్వారా అంతేకాకుండా ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. లెవెల్ అధికారికి అన్ని రాజకీయ పార్టీల వారు బూత్‌స్థాయి ఏజెంట్లు సహకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎన్నికల సెక్షన్ విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, ఎలక్షన్ డీటీ రఘు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ..

తాడూరు మండలం వెంకటాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం కలెక్టర్ డీఈఓ గోవిందరాజులుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పోరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం ప్రాథమిక గణిత కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు లాంటి విషయ పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరీక్షించారు. అనంతరం గ్రామం లో నిర్మాణ దశలో ఉన్న స్కూల్ భవనాన్ని పరిశీలించారు.

పకడ్బందీగా పత్తి కొనుగోలు చేయాలి : కలెక్టర్

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వారు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశం హాల్‌లో పత్తి కొనుగోలుపై అదనపు కలెక్టర్ సీతారామారావు, సంబంధిత అధికారులు, ట్రేడర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని రకాల ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో 18 జిన్నింగ్ మిల్లులు ఉండగా 15 నోటిఫై చేశామని, తేమ శాతం 8 నుంచి 12శాతం వరకు ఉండాలని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం అవుతున్నదని సీసీఐ ద్వారా కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నవంబర్ మొదటి వారం నుంచి పత్తి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. జిల్లాలో సుమారుగా 2,18,841 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, 2024-25 సీజన్ పత్తి కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా జిన్నింగ్ మిల్లులు వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ సంవత్సరం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రేడ్-1కు మద్దత్తు ధర రూ.7,521, గ్రేడ్-2 రకానికి రూ.7,121 ప్రతి క్వింటాల్‌కు మద్దత్తు ధర నిర్ణయించామన్నారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రామాణికమని, రైతులందరు తమ బ్యాంకు అకౌంట్ ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. డిస్టిక్ మార్కెటింగ్ ఆఫీసర్ సర్దార్ స్వరణ్ సింగ్, జిల్లా వ్యవసాయ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారు లు, జిమ్మింగ్ మిల్లు యజమానులు పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సాగునీరు అందించే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో జిల్లా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వకుండానే కేసీఆర్ దిగిపోయారని మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి పథకం వద్ద కుర్చీ వేసుకొని కూర్చుని 12 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తారని కేసీఆర్ చెప్పాడని గుర్తు చేశారు. కల్వకు ర్తి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. దక్షిణ తెలంగాణకు అప్పటి సీఎం మొండి చేయి చూసి ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసుకున్నారని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని షాద్‌నగర్, తలకొండపల్లి ప్రాంతాలకు షాద్‌నగర్ నియోజకవర్గంలో చేపట్టనున్న లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. వట్టెం ద్వారా ఈ ప్రాంతంలో 1,10,000 ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ప్రణాళికలు రూపొందించడం జరిగిందని గుర్తు చేశారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసైనా సరే ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ సాగునీరు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పి నట్లు ఎమ్మెల్యే వివరించారు. గతంలో అధికారంలో ఉన్న కేసీఆర్ కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటించి ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. డీ-82 ద్వారా మాడుగుల మండలంలోని నాగిళ్ల వరకు సాగునీరు అందించేందుకు అప్పట్లో నిధులు మంజూరు చేయించడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.130 కోట్ల మంజూరు చేయించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో విద్యా సంస్థలు ఏర్పాటు చేయించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నానని వివరించారు. విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కౌన్సిలర్ గోరెట శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న రాంరెడ్డి, పడకండి వెంకటేష్, రమాకాంత్ రెడ్డి, శానవాజ్ ఖాన్ ముఖ్య నాయకులు ఉన్నారు.

చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొంటాం

- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

నవతెలంగాణ-వంగూరు

రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి వరకు మద్దతు ధరతో కొంటామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. వంగూరు మండలంలోని రంగాపూర్ సహకార సంఘం చైర్మన్ కుడుముల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి ధాన్యాన్ని పండించే రైతులు దళారుల చేతిలో మోసపోకూడదని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏ-గ్రేడ్ రూ. 2,320 మద్దతు ధర కట్టించి రూ.500 బోనస్ అందిస్తూ నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు. కావున పండించిన రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోని విక్రయించుటకు ముందుకు రావాలని సూచించారు. అదేవిధంగా ఐకెపి ఆధ్వర్యంలో మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడే సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. మండలంలోని పెద్ద గ్రామ పంచాయితీలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి గింజలు చివరి వరకు కొనుగోలు చేస్తామన్నారు. మండల కేంద్రంలోని సబ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయటానికి నా వంతు కృషి ఉంటుందన్నారు. ప్రతి రైతు తన పొలంలో కల్లాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వైస్ చైర్మన్ బాలస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ పాండు రంగారెడ్డి, ఆనంద్ రెడ్డి, మాజీ సర్పంచులు పరశురాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, శంకర్ యాదవ్, అచ్చంపేట అసెంబ్లీ యూత్ అధ్యక్షులు క్యామ మల్లయ్య, రాజు, కొండల్ రెడ్డి, డీలర్ శ్రీను, సీఈవో విష్ణుమూర్తి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



ఒక్కో సీసీ కెమెరా వంద మందితో సమానం : ఎస్పీ

నవతెలంగాణ - తిమ్మాజిపేట



సీసీ కెమెరాలు ఏర్పాటుతో ఒక్కో సీసీ కెమెరా 100 మందితో సమానమని కలిసికట్టుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచారని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ అన్నారు. తిమ్మాజిపేట మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో 14 సీసీ కెమెరాలను గురువారం ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో కేవలం 1000మంది జనాభా మాత్రమే ఉన్నప్పటికీ గ్రామస్తులందరూ కలిసికట్టుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాలలో సహజంగా గొడవలు జరుగుతుంటాయని, అదేవిధంగా ఇతర గ్రామాల నుంచి వచ్చి దొంగతనాలు, దోపిడీలు చేసేవారిని సీసీ కెమెరాలు పట్టిస్తాయన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. అదేవిధంగా పోలీస్ విచారణ కూడా తేలిక అవుతుందన్నారు. తాను ఎస్పీగా బాధ్యతలు చేపట్టి సంవత్సరం కావస్తుందని జిల్లా ఆఫీసర్లకు తాలూకా మండల పోలీస్ సిబ్బందికి ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలని తాను చెప్పానన్నారు. పోలీస్ అధికారుల కృషి గ్రామస్తుల సహకారం వల్ల ఈరోజు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని మండలంలోని ఇతర ప్రాంతాల ప్రజలకు అప్పజిపల్లి గ్రామస్తులు ఆదర్శంగా నిలిచారన్నారు. గ్రామంలో అన్ని వర్గాల వారు కలిసికట్టుగా ఉంటే అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. అంతకుముందు డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కనకయ్యగౌడ్ సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.

స్వామివారిని దర్శించుకున్న ఎస్పీ..

అప్పాద్రి కొండపై వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ పోలీస్ అధికారులు దర్శించుకున్నారు. స్వామివారి ఆలయంలో పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పోలీసు అధికారులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేందర్ రెడ్డి, విండో వైస్ చైర్మన్ రాందేవ్ రెడ్డి, మాజీ సర్పంచ్ జల్లి తిరుపతమ్మ నాయకులు రామచంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండలంలోని కొండూరు గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం విగ్రహ విష్కరణకు ముఖ్య అతిథిగా సాంస్కృతిక పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. గోప్లాపూర్‌లో కూడా వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



వంగూరు : వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంతో పాటు వెలుమలపల్లి, తుమ్మలపల్లి, మాచినోనిపల్లి, ఉల్లంపల్లి గ్రామాలలో వాల్మీకుల సంఖ్య అధికంగా ఉండడం గర్వించదగ్గ విషయమన్నారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, వాల్మీకి జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో వాల్మీకి మండల అధ్యక్షులు శేఖర్, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, కుల పెద్దలు, వివిధ గ్రామాల బోయలు తదితరులు పాల్గొన్నారు.



అచ్చంపేట : వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని బోయహక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీనిగ మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం రామాయణ గ్రంథకర్త వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణంలో వాల్మీకి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో తిరుపతయ్య, పర్వతాలు, రామనాథం, ఖాజా, శంకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : వాల్మీకి మహర్షి జయంతిని గురువారం మండల కేంద్రంతో పాటు అప్పాజీపల్లిలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో వాల్మీకులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జల్లి తిరుపతమ్మ, లింగం, హుస్సేనయ్యా, శివ, రమేష్, జల్లి వెంకటయ్య, యశ్వంత్, సుందరయ్య, తదితరులు వున్నారు.

సౌత్‌జోన్ జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో కందనూలు క్రీడాకారులు



నవతెలంగాణ-కందనూలు

గతనెల 19, 20 తేదీలల్లో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీలోని సింథటిక్ ట్రాక్‌లో జరిగిన 10వ తెలంగాణ స్టేట్ (సౌత్‌జోన్) జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో కందనూలు జిల్లాకు చెందిన 7మంది అథ్లెట్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని, వీరంతా ఈనెల 17 నుంచి 19 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరగుతున్న 35వ సౌత్‌జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ పోటీలల్లో తెలంగాణ స్టేట్ తరపున పాల్గొననున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, డాక్టర్ సోలపోగుల స్వాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఖనిజ లవణాలతో కూడిన నీటిని సరఫరా చేయాలి

- ఎంపీవో నరసింహులు

నవతెలంగాణ-బిజినేపల్లి

మానవ శరీరానికి అవసరమైన ఖనిజ లవణాలతో కూడిన స్వచ్ఛమైన నీటి సరఫరా చేయాలని ఎంపీవో నరసింహులు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరం గురువారం రెండో రోజు నీటి నాణ్యతపై అవగాహన కల్పించి మాట్లాడారు. మిషన్ భగీరథ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న నీటిలో లవణాలు సమపాళ్లలో ఉండడం వల్ల క్షారత్వం పెరిగి ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఆర్‌ఓ డబ్బాల్లోని నీటిలో లవణాలు తొలిగించి సరఫరా చేయడం వల్ల నీటి క్షారత్వం తగ్గి యాసిడ్ మారి శరీర అంతర్గత అవయవాలపై ప్రభావం చూపి అనార్యోగాల పాలవుతామన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ మేకల మద్దిలేటి, ఎంపీడీవో కతలప్ప, మాస్టర్ ట్రైనర్ మైక్రో బయాలజిస్ట్ రమేష్, సిబ్బంది ఖదీర్, ఆయా గ్రామాల మంచినీటి సరఫరా సహాయకులు భీమని రాము, కృష్ణయ్య, అమర్నాయక్, లక్ష్మయ్య, నరిగె రాములు ఉన్నారు.

బీటీ రోడ్డు మంజూరు చేశారని పాలాభిషేకం

నవతెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని తిమినోనిపల్లి గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బీటీ రోడ్డు మంజూరు కావడం పట్ల గురువారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు సీతక్క, దామోదర్ రాజనర్సింహం, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీ-సేఫ్ యాప్‌పై విద్యార్థులకు అవగాహన



నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లా షీ-టీం ఇంచార్జ్ ఆఫీసర్ విజయలక్ష్మి పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్‌లో జెడ్పి హై స్కూల్ విద్యార్థులకు టీ-సేఫ్ యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దన్నారు. అమ్మాయిలు, మహిళలు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఒంటరిగా ప్రయాణంలో ఉన్నప్పుడు తప్పక ఉపయోగించుకోవాలన్నారు. అలాగే సమాజంలో మహిళలు, బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువగా వేధింపులకు గురి అవుతున్నారని, జాగ్రత్తగా ఉండాలని, అధైర్య పడొద్దన్నారు. బాధితులు డయల్ 100 లేదా 8712657676 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో భరోసా కో-ఆర్డినేటర్ శ్రీలత, షీ-టీం బృందం వెంకటయ్య, భరోసా టీం, ఎస్‌వికే సభ్యులు తిరుపాలు, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టాటా ఏసీ బండి బోల్తా.. ఒకరు మృతి

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన లక్ష్మీసుల కుమారుడు శంకర్ అనే యువకుడు రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో చేపల మండిలో పనిచేస్తూ ఉన్నాడు. గురువారం టాటా ఏసీలో చేపలను తరలిస్తుండగా చేవెళ్ల మండల కేంద్రంలో టాటా ఏసీ బండి బోల్తాపడి మరికల్ గ్రామానికి చెందిన శంకర అనే యువకుడు మృతి చెందాడు. ఈ టాటా ఏసీ బండిలో ఐదు మంది ప్రయాణిస్తుండగా శంకర్ అనే యువకుడు మృతి చెందాగా, ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయని, విషయాన్ని చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మృతుని తల్లిదండ్రులు లక్ష్మీ, శ్రీనులు తెలిపారు.

దసరా ఛాలెంజ్‌లో 2వ స్థానం : డిపో మేనేజర్

కందనూలు : పై అధికారుల ఆదేశాల మేరకు దసరా పండుగను పురస్కరించుకొని ఈ నెల 1 నుండి 16 వరకు దసరా చాలెంజ్ చేపట్టడం జరిగిందని, ఇందులో అత్య ధిక మంది చేరవేతలో, కిలోమీటర్‌కు అధిక ఆదాయాన్ని తీసుకు రావడంలో డిపో రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందని డిపో మేనేజర్ యాదయ్య తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 16 రోజులపాటు డిపోలోని బస్సులు ఐదు లక్షల ఆరు కిలోమీటర్లు ప్రయాణం చేయడం జరిగిందన్నారు. ఇందులో 9లక్షల 8వేల మంది ప్రయాణికులను వారి గ్రామాలకు తరలించడం జరిగిందన్నారు. ఈపీకే 69.91 ఓఆర్ 119.07 రావడంతో ఈ రెండింటిలో డిపో రెండవ స్థానంలో నిలిచిందని తెలిపారు. సుమారుగా 28,732 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. డిపోలో 53 సంస్థకు చెందిన బస్సులు 34 హైర్ బస్సులు సేవలు అందిస్తున్నాయని, వాటిలో ఐదు సూపర్ లగ్జరీ, మూడు డీలక్స్, 18 ఎక్స్‌ప్రెస్, 27 పల్లె వెలుగు బస్సులు ఉన్నాయని వివరించారు.

వాల్మీకి మహర్షి ఆలయం పునః విగ్రహ ప్రతిష్ఠ



నవతెలంగాణ- మల్దకల్

మండల కేంద్రం లో వాల్మీకి మహర్షి ఆలయం పునః విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది.ముందుగా గ్రామంలోని ప్రజలు వాల్మీకి సోదరులు ఎమ్మెల్యే కు ఘనంగా స్వాగతం పలికారు ఎమ్మెల్యే కు శాలువా కప్పి మెమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.వాల్మీకి సోదరులకు వాల్మీకి జయంతి శుభాకాంక్షలు.ఆదికవి వాల్మీకి మహర్షి రామాయణం రచించారు మనం ఏదో సందర్భంలో రామాయణం గురించి ఆ సీతారాముల గురించి ప్రపంచానికి తెలియజేశారు గ్రామాలలో వాల్మీకి విగ్రహం చేయడం గ్రామంలో ఒక పండగ వాతావరణం నెలకొంటుందన్నారు.వాల్మీకి జయంతి వేడుకలు ప్రభుత్వం తరఫున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గద్వాల నియోజకవర్గంలో ప్రతి గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది వాల్మీకి జయంతి వేడుకలు పండగ వాతావరణం వాల్మీకి మహర్షికి పూజించుకొని జరుగుతుంది కార్యక్రమంలో మాజీ రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు , ఆలయ చైర్మన్ ప్రహల్లాద రావు, చైర్మన్ తిమ్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,రమేష్ నాయుడు, మధుసూదన్ రెడ్డి సీతారాం రెడ్డి, సత్య రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, ప్రతాప్ గౌడ్ విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి , మాజీ వైస్ఎంపీపీ వీరన్న, నాయకులు అజయ్, రమేష్ రెడ్డి , నరసింహ రెడ్డి, వెంకటన్న, నర్సింహులు , నరేందర్, మధు నాయకి, పరశురాముడు,తిమ్మరాజుగోవిందు,నాయకులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ లెటర్ అందజేత



నవతెలంగాణ- గట్టు

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలం లింగాపురం గ్రామానికి చెందిన ఇమ్మానియేల్ స్వామిదాస్ కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైనా లక్షల రూపాయలు ఎల్ ఓసి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ ఇమ్మానియేల్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గద్వాల తిమ్మప్ప, వడ్డే కేశన్న ప్రీతం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గట్టు ఆణిముత్యాలు మట్టిలోనే మాణిక్యాలు

- ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ గట్టు



ఇటీవల వెలు బడిన ఎంబీబీఎస్ ఫలితాలలో ఆరు మంది విద్యార్థిని విద్యార్థులకు వివిధ జిల్లాల లోని మెడికల్ కళాశాలలో సీట్లు సాధించారు. ఝాన్సీ రాణి జై విజయ్ కుమార్, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, సిద్దిపేట జి .సాయి స్ఫూర్తి శ్రీనివాస్, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, భద్రాద్రి కొత్తగూడెం కళాశాల సోహెల్ ఎండి బషీర్, గాంధీ మెడికల్ కాలేజ్ హైదరాబాద్ కుర్వా కుమార్ హనుమంతు, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, భద్రాద్రి కొత్తగూడెం కళాశాల సానియా బిజ్జ శ్రీనివాసులు, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, గద్వాల ఎస్ .అక్షయ శంకర్, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, కరీంనగర్. ఎంబిబిఎస్ లో సీటును సాధించిన విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం, కానుకను ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గట్టు మండలన్ని గతంలో అక్షరాస్యతలో వెనుకబడి ప్రాంతంగా పిలువబడే గట్టు మండలం,నేటి విద్యార్థుల అక్షరాలతో విద్యారంగంలో ముందడుగు వేయడం చాలా సంతోషంగా ఉందని. అదేవిధంగా విద్యార్థులు పట్టుదలతో శ్రమతో చదువుకొని విద్యా రంగంలో, ఇంజినీరింగ్ లో, వైద్యరంగంలో అయినా ఎంబిబిఎస్ లో సీటు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, కౌన్సిలర్ మురళి మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు ఆంజనేయులు, హనుమంతు రెడ్డి, గోపి, మధుసూదన్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పటేల్ ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శా

నవతెలంగాణ- మల్దకల్

మండలం కుర్తి రావులచెరువు గ్రామానికి చెందిన పటేల్ ప్రభాకర్ రెడ్డి



తనయుడు పటేల్ రామచంద్రారెడ్డి తెల్లవారు జామున రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే.విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ చైర్ పర్సన్,కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గం ఇంచార్జి సరితమ్మ పటేల్ స్వగృహం కి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.వీరి వెంట కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు,తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ- గట్టు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బలరాం నాయుడు విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్య అభివృద్ధికై నడిగడ్డ హక్కుల పోరాట సమితి సహకారం ఉంటుందని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నల్లారెడ్డి ,గ్రామవాల్మీకి నాయకులు ఆంజనేయులు,ఎర్రన్న,తదితరులు పాల్గొన్నారు.



మిటనర్ సైన్స్ విభాగం ఇద్దరు విద్యార్థులకు ఎంపిక

నవతెలంగాణ -గట్టు



గట్టు మండల కేంద్రంలోని సంక్షేమ గ్రూపుల పాఠశాలలో చదివిన విద్యార్థులకు వెటర్నరీ సైన్స్ విభాగంలో ఇద్దరు విద్యార్థులకు సీటు రావడంతో ఝాన్సీ ఉషారాణి, శోభరాణి వారికి అభినందనలు తెలిపారు. అంతేకాకుండా అనంతరం ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామంలో ఉండి పేద కుటుంబంలో పుట్టి ఇలాంటి సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఇలాంటి ర్యాంకులు రావడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆమె అన్నారు.

వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం

- వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు
- హజరైనా ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు ,నాయకులు



నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరై వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగరావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రమేష్ బాబు, వాల్మీకి సంఘం నాయకులు గట్టు తిమ్మప్ప, ఆంజనేయులు, కౌన్సిలర్ మురళి, రాజు, మధుసూదన్ బాబు వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాల్గొన్నారు.

ధరూర్ : గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని నందిన్నె, కుచినెర్ల గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకి వాల్మీకి సంఘం నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజలందరికీ,వాల్మీకి సోదరులకు వాల్మీకి మహర్షి జయంతి శుభాకాంక్షలు ఆదికవి వాల్మీకి మహర్షి రామాయణం రచించారన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీలు విజయ్, రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు ఉరుకుందు, చిన్న భీమ్ రాముడు, రంగారెడ్డి, టీచర్ గోవిందు, రంగ స్వామి, గ్రామ వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ధరూర్ : ధరూరు మండల కేంద్రం లో వాల్మీకి జయంతి వేడుకలను బండ్ల చంద్రశేఖర్ రెడ్డి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుర దృష్టమే ఒక ఉత్తమమైన అదృష్టం. అందరిచేత తిరస్కరించబడడమే ఒక గొప్ప విజయం అని,సమాజానికి రామాయణం అనే గ్రంథాన్ని అందించిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజా రెడ్డి, రామిరెడ్డి, వెంకటేష్,ధరూర్ మండల వాల్మీకి సంఘం నాయకులు మరియు గ్రామ పెద్దలు,యూత్ పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల : రామాయణ మహాకావ్యాన్ని గొప్పగా రచించి ప్రపంచానికి అందించిన వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు అన్నారు. ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి వేటగాని వృత్తి తో జీవితం గడిపి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకి గా మారి అద్భుతమైన రామాయణం గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి అని, వారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు కార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, అడ్మినిస్ట్రేషన్ అధికారి సతీశ్, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రాజు,ఆర్ ఐ లు వెంకటేష్, హరీఫ్,సూపరింటెండెంట్ లు, అయ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గట్టు : గట్టు మండల గంగిమా న్ దొడ్డి మాచర్ల రాయపురం ఇందువాసి తదితర గ్రామాలలోని వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు..వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో.రాము,బాసు గోపాల్, నల్లారెడ్డి గంగిమన్ దొడ్డి నరసింహులు,బాసు నాయుడు, రాజు,నాయకులు తిమ్మప్ప పాల్గొన్నారు.

ధరూర్ : ధరూర్ రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవ సందర్భంగా గద్వాల నియోజక వర్గం ధరూర్ మండల పరిధిలోని గుడ్డెందొడ్డి,ద్యాగదొడ్డి గ్రామాలలో వాల్మీకి సంఘం ఆహ్వానం మేరకు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మలి పాల్గొని వాల్మీకి మహర్షి నీ దర్శించుకున్నారు.అనంతరం సరితమ్మ ను వాల్మీకి మహర్షి సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు లత్తిపురం వెంకట్రామిరెడ్డి, చింతరేవుల సురేష్, కుర్వ శ్రీనివాసులు, గుడ్డెందొడ్డి నర్సింహులు, అల్వాల రాజశేఖరరెడ్డి, పెద్దొడ్డి రామకృష్ణ జగదీష్, నర్సింహులు, పల్లన్నసురేందర్ ఉన్నారు

మల్దకల్.: మండల కేంద్రము లో వాల్మీకి మహర్షి ఆలయం విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి హాజరై, వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాసు శ్యామల,హనుమంతు నాయుడుకి మెమెంటో ఇచ్చి,శాలువాతో ఘనంగా సత్కరించారు. వాల్మీకి జయంతి రోజు గ్రామంలో ఒక పండగ వాతావరణం నెలకొంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో శేకర్ నాయుడు,రాజు నాయుడు,శ్రీ రాములు,.రాము నాయుడు,మాజీఎంపిటిసి వెంకటాన్న,బాసు గోపాల్,పరుష రాముడు,గోవిందు, రాముడు,సిద్దు, నరసింహులు,-నరసింహులు, వాల్మీకి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.









అక్టోబర్ 21న ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలు

- పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు ప్రారంభం
- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21వ తేది నుండి అక్టోబర్ 31వ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చెయ్యాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలియజేశారు.పోలీస్ సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అక్టోబరు 21 నుండి 24వ తేది వరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక వినియోగం, షి టీం, భరోసా, సైబర్ సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్, డాగ్ స్క్వాడ్ విభాగాల విధులు, ప్రజల రక్షణ లో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు మొదలగునవి విషయాలను ప్రజలకు, విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుంది.

ఆన్లైన్‌లో %https:// forms.gle/iNv6Y5mSJjW8W1Uj%7 ఈ వెబ్ సైట్ ద్వారా వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యాసరచన పోటీలు మూడు భాషల్లో అనగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అభ్యర్థులు పాల్గొనవచ్చును. వ్యాసరచన పోటీలు కేటగిరీల వారిగా

కేటగిరి-1: స్టూడెంట్స్ కు ఇంటర్మీడియట్ వరకు %Judicious usa ges of mobile%(విచక్షణతో కూడిన మొబైల్ వాడకం),

కేటగిరి-2: డిగ్రీ అండ్ స్టూడెంట్స్ కు %my role on making Telan gana a drug free state% (తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర) అనే అంశాల మీద విద్యార్థులకు "ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు నిర్వర్తించడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్లో 24 అక్టోబర్ 2024 వరకు సమర్పించ వచ్చును.ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు అభ్యర్థులను జిల్లా పోలీస్ కార్యాలయంలో బహు మతుల ప్రధానం చేసి, తదుపరి ఈ ముగ్గురు అభ్యర్థు లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహు మతులు సంపాదించాలని అన్నారు

షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు :

విద్యార్థిని,విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గించకుండా షార్ట్ వీడియోలను రూపొంది ంచాలన్నారు. ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను జిల్లా స్థాయిలోలో బహుమతి ప్రధానం చేస్తూ, రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఫోటోలు, వీడియోలు ఈనెల 24 లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో PRO కు అందించాలన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పబ్లిక్ స్థలాల్లో, పోలీస్ అమరవీరుల గురించి తెలుపుతూ పోలీస్ కళా బృందం తో పాటల కార్యక్రమాలు నిర్వహించడం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని ప్రధాన కూడళ్ళ వద్ద పోలీస్ అమర వీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందనీ ఎస్పీ తెలిపారు.ఈ నెల అక్టోబర్ 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు "పోలీస్ అమంవీరులను స్మరిస్తూ ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు.

వికలాంగుల పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా 5వేలకు పెంచాలి

ఎన్‌పిఆర్ డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జేర్కొని రాజు

నవతెలంగాణ వనపర్తి



వికలాంగుల పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటాను 5 వేలకు పెంచాలని ఎన్‌పిఆర్ డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జేర్కొని రాజు డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వనపర్తి జిల్లా సదస్సు సీఐటీయూ కార్యాలయంలో ఎన్.వి.ఆర్.డి జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరై ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జేర్కోని రాజు హాజరై మాట్లాడారు. దేశంలో తిండి లేక 10 కోట్ల మంది అల్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మోడీ పాలనలో నిరుద్యోగం పెరిగిందని అన్నారు. నిత్యావసర సరకుల ధరలు 300 శాతం పెంచి పేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. జీఎస్టీ తీసుకువచ్చి ప్రజలపై భారాలు వేసి సంపన్నులకు లక్షల కోట్ల రాయితీ ఇచ్చే హక్కు మోడీకి ఎక్కడిదాని ప్రశ్నించారు. పేదరికం తగ్గిందని చెపుతున్న మోడీ 81 కోట్ల మందికి ఉచిత బియ్యం పంపిణీ ఎందుకు చేయాల్సి వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు 2014 వరకు 55లక్షల కోట్లు అప్పు చేస్తే, మోడీ పరిపాలించిన 10ఏండ్ల కాలంలో 113 లక్షల కోట్ల అప్పు చేశారని, మోడీ పుణ్యాన దేశంలో ప్రతి ఒక్కరి తలపై 1,02,000 రూపాయల అప్పు పడిందని అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు.10 లక్షల ప్రాథమిక ఉప వైద్య కేంద్రాలు ఉండాల్సిన చోట కేవలం లక్ష నలభై ఆరు కేంద్రాలతో అందరికి వైద్యం ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ 10 ఏండ్ల కాలంలో కేవలం 7వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చామని పార్లమెంట్లో ప్రకటించరని అన్నారు.రైల్వేలో ఉడవడం, కడగడం లాంటి పనుల కోసం 35వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తే 1.25కోట్ల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2011నుండి వికలాంగులకు 300 రూపాయలే పెన్షన్ ఇస్తుందాని ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ 5000లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఎంపీ నిధులలో వికలాంగులకు కేటాయించిన నిధులు ఖర్చు చేయలేదు. కేంద్ర ప్రభుత్వ రంగా సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయడం లేదు.అక్టోబర్ 25-27తేదీల్లో సంఘం రాష్ట్ర 4వ మహాసభలు హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలోని 33జిల్లాల నుండి 450మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు అశాన్నగారి భుజంగరేడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా బాల్ రెడ్డి అధ్యక్షులుగా ప్రభు స్వామి ఉపాధ్యక్షులుగా పి.భాగ్య లక్ష్మి గోపినాద్ ప్రధాన కార్యదర్శిగా మల్లేపువు నర్సింహ్మ వర్కింగ్ ప్రెసిడేంట్ గా శ్యామ్ సుందర్ రెడ్డి కోశాదికారిగా కే.చేన్నయ్య సహయ్య కార్యదర్శిగా లక్ష్మీ కమిటీ సభ్యులుగా మంగమ్మ నర్సింహ్మలు బాగ్యలక్ష్మి గట్టయ్య చెన్నయ్య కురుమయ్య క్రిష్ణవేణి లక్ష్మీ నాయకులను ఎన్నుకున్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి



నవతెలంగాణ- అలంపూర్

మండల పరిధిలోని అలంపూర్ పట్టణం, లింగనవాయి, బుక్కాపురం, కోనేరు, క్యాతురు తదితర గ్రామాల్లో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వాల్మీకి చిత్రపటాలకు పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మాట్లాడుతూ వాల్మీకి మహర్షిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవలసిన పాలకులు ఎన్నికల ముందు ఇచ్చే హామీలకు మాత్రమే పరిమితమయ్యారని విమర్శించారు. వాల్మీకి సోదరులు ఎస్టీ జాబితాలో చేర్చే వరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వాల్మీకి సంఘం నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ వేగంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ల్లాలో పెండింగ్ లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఇప్పటికే ప్రజలు ఎవరైనా ఎల్ ఆర్ ఎస్ కు దరఖాస్తు చేసుకుని ఉండి అప్రూవల్ మెసేజ్ పొందినట్లు అయితే వెంటనే డబ్బు చెల్లించి అనుమతి పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కారం చేయాలన్నారు. ఎల్ 1 లాగిన్ లో టీపీఎస్ ద్వారా పరిష్కారం అయిన దరఖాస్తులను ఎల్2లాగిన్ లో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు వేగంగా పరిష్కారం చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ అనుమతి కోసం వచ్చిన దరఖాస్తు లోని భూమి ప్రభుత్వ సర్వే నెంబర్ లో ఉంటే ఆర్ఐ లు రిజెక్ట్ చేయాలని చెప్పారు. బఫర్ జోన్ లేదా నీటి వనరులకు సమీపంలో ఉంటే ఇరిగేషన్ ఏఈ లు రిజెక్ట్ చేయాలని సూచించారు. గతంలో ప్రజలు ఎవరైనా ఎల్ ఆర్ ఎస్ కు దరఖాస్తూ చేసుకుని ఉండి అప్రూవల్ మెసేజ్ పొందినట్లు అయితే వెంటనే డబ్బు చెల్లించి అనుమతి పొందాలని కలెక్టర్ సూచించారు. ఇలా చేయడం ద్వారా బిల్డింగ్ అనుమతికి 1.5 రెట్లు తక్కువ ఖర్చు అవుతుందని సూచించారు. మున్సిపల్ కమీషనర్ లు దృష్టి పెట్టి ఆర్ఐ, నీటి పారుదల ఏఈ లతో సమన్వయము చేసుకొని త్వరతగతిన ఎల్ ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్లు, ఆర్ఐలు, వార్డ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - నర్వ

నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మణ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2320,బి గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2300రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని సూచించారు. కాబట్టి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని విక్రయించాలని ఏ గ్రేడ్ సన్న రకానికి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే 500 రూపాయలు బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.అధికారులు ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలన్నారు. రైతులకు సరిపడ సంచులను అందించి, ధాన్యం విక్రయించిన వారికి డబ్బులు త్వరగా జమచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తీసుకు వెళ్ళడానికి లారీలను కూడా ఇబ్బందులు లేకుండా అందించాలన్నారు.గతంలో కొన్ని తప్పిదాలు చేయడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.అలాంటి తప్పిదాలకు తావులేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ శ్రీనివాస్ రెడ్డి,శరణప్ప,వివేకవర్ధన్ రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్లు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివరెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ-ఊట్కూర్

నారాయణపేట జిల్లా నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డికి అదేవిధంగా మార్కెట్ చైర్మన్ డైరెక్టర్‌లకి బోయ శరణప్ప శివకుమార్ డైరెక్టర్‌కు భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా సమక్షంలో ఉట్కూరు మండల శాఖ మండలం అధ్యక్షుడు ప్రవీణ్ కాంత్ ఆధ్వర్యంలో ఘనంగా శాలవాలతో పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి కార్యదర్శి మైపాల్ రెడ్డి ఉపాధ్యక్షులు అంజనేయులు కోశాధికారి నరసింహారెడ్డి ,పగిడి మారి గ్రామ అధ్యక్షుడు నాగరాజు, అమీన్పూర్ ,అధ్యక్షులు ప్రవీణ్ కాంత్ , గ్రామ అధ్యక్షులు లింగప్ప, తదితరులు పాల్గొన్నారు

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని భారతీయ కిసాన్ సంఘ్ కార్యాలయంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన రాంపురం శివారెడ్డి, డైరెక్టర్ బోయ శరణప్ప ను శాలువాతో గురువారం ఘనంగా రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో 24 వార్డులు ఉన్నాను రైతు వేదిక లేనందున రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా కేంద్రంలో భూసార కేంద్రం లేదని భూసార కేంద్రం కోసం ఏర్పాటు చేయాలని కోరారు. ఏ ఎం సి చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దృష్టికి రైతుల అన్ని విషయాలు తీసుకుని వెళ్లి తన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరెడ్డి, ఎస్.బాలప్ప, పి. రంగారెడ్డి, ప్రభు మిస్కిన్, జి. లక్ష్మీనారాయణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలానికి నూతన ఉపాధ్యాయులుగా విచ్చేసిన నలుగురు SAలకు ముగ్గురు SGT లకు PRTU TS బిజినపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి ,మండల నోడల్ అధికారి శ్రీ రఘునందన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి ,మండల అధ్యక్షులు శివ కుమార్ , మండల ప్రధాన కార్యదర్శి శ్రీహరి గౌడ్ , ఉపాధ్యక్షురాలు సూర్యకళ, మహిళా కార్యదర్శి పార్వతమ్మ జిల్లా కార్యదర్శి జ్ఞానేశ్వర్, MRC సిబ్బంది బాలయ్య ప్రభాకర్ పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులు పాఠశాలలో చేరిక

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లాస్థాయిలో డీఎస్సీ 2024 ఉపాధ్యాయ నియమకాలలో తేదీ 15-10 2024 రోజు నారాయణపేట కలెక్టరేట్ కార్యాలయంలో ఉపాధ్యాయ నియామక ప్రక్రియ లో భాగంగా జి. రఘు రామేశ్వర్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్ట్ కు పేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియమితులయ్యారు. ప్రధానోపా ధ్యాయురాలు భారతి చేతుల మీదుగా పాఠశాలలో జాయినింగ్ ఆర్డర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు చక్కగా బోధించి విద్యార్థు లను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెచ్. భాను ప్రకాష్, లక్ష్మణ్ నరసింహ, నిర్మల, మంగళ, శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

సిలింగ్ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి..

వెల్దండ : దళితుల శిలింగ్ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిన మహబూబ్ అలీ, కోప్పు వెంకటయ్య , రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. కోట్ర గ్రామానికి చెందిన పొనుగోటి వెంకటేశ్వరరావు అదే గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 553/ 4 లో గల దళితుల సీలింగ్ భూములను అక్రమంగా పట్టాగా మార్పు చేసి తన కుటుంబ సభ్యుల పేరిట రిజిస్ట్రేషన్ చేసుకొని మళ్లీ ఇతరులకు విక్రయిస్తున్నాడని ఆరోపించారు. సీలింగ్ భూములను పట్టాగా మార్పు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని , అలాగే అతడు అతని కుటుంబ సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు కోరారు. స్లాట్ బుక్ చేసి సీలింగ్ భూమిని పట్టాగా మారుస్తూ మరొకరికి విక్రయిస్తున్నా వారిని పై చర్యలు తీసుకోవాలని కోరారు. సీలింగ్ పట్టా భూములను మరోసారి రిజిస్ట్రేషన్ చేయకుండా చూడాలని కోరారు.

ప్రమాద భీమా చెక్కుందజేత

బిజినేపల్లి : మండలంలోని మహదేవుని పేట గ్రామంలో..తపాల శాఖ లో ప్రమాద బీమా పాలసీ తీసుకొని వ్యవసాయ పొలంలో నీటి పంపు లో పడి మృతి చెందిన ఎద్దుల కరుణాకర్ రెడ్డి భార్య అయిన ఎద్దుల అనితకు పదిహేను లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును భారత తపాల శాఖ వారు అందజేశారు. సందర్భంగా తపాలా శాఖ తెలంగాణ రీజినల్ హెడ్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో ప్రతినిత్యం వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నప్పుడు, కుటుంబ యజమాని అనుకోకుండా ప్రమాదాల బారిన పడినప్పుడు , కష్టపడే వ్యక్తి అకాల మరణం చెందితే ఆ యొక్క కుటుంబము ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్క రైతు కచ్చితంగా ప్రమాద బీమా పాలసీ పొంది ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆదిత్య బిర్లా రమేష్ జడ్చర్ల ఇండియన్ పోస్ట్ రవికుమార్, గ్రామస్తులు,యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఉట్కూర్ లోని భవాని మాత ఆలయంలో అమ్మవారికి మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజ లు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ బాల్ రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యగ్నేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు లింగం కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి చందాపూర్ రవికుమార్, మోహన్ రెడ్డి, మల్లేపల్లి అశోక్ , భవాని మాత ఆలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాలులో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణ గ్రంథకర్త, ఆదికవి, మహర్షి వాల్మీకి అని అన్నారు. అన్ని కులమతాలకు చెందిన సంప్రదాయాలు, పండుగలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ, మహ నీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. మహర్షి వాల్మీకి జయంతిని ప్రభుత్వపరంగా నిర్వహించడం జరుగుతోందన్నారు.వాల్మీకి రచించిన రామాయణంలోని ప్రతి ఘట్టం నైతిక, సామాజిక విలువలను ఉపదేశిస్తుందని, కుటుంబ బంధాలు, సుపరిపాలన వంటి అనేకానేక అంశాలను బోధిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఖలీల్, డీపీఆర్ఓ ఎంఏ రషీద్, వసతి గృహాల వార్డెన్లు రేణుక, మసూద్, మంజుల,కలెక్టరేట్ అధికారులు ఉద్యోగులు, పట్టణ వాల్మీకి సంఘం నాయకులు బోయ లక్ష్మణ్, కండక్టర్ వెంకట రాములు, బోయ రమేష్, సైకిల్ రాములు, బోయ శరణప్ప, బోయ శేఖర్, డ్రైవర్ అంజనేయులు, రవికుమార్, దడవాయి ఆనంద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట : ఆదికవి వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి ఎస్పి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి బోయవాణిగా జీవితం గడిపి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకి గా మారి అద్భుతమైన రామాయణ గ్రంథాన్ని మనకు అందించిన మహ నీయుడు వాల్మీకి ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, ఆర్ఎస్ఐ శివశంకర్, డీపీఓ సూపరింటెంట్ శంకర్ లాల్, ఆర్ముడు రిజర్వు పోలీసులు, డీపీఓ డీసీఆర్బీ, ఎస్బి, ఐటీ కోర్ స్టాఫ్, పోలీసు సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం లో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సంస్కృత సాహిత్యంలో ఆది కవి రామాయణ మహా వాక్యాన్ని లిఖించిన జ్ఞాననిధి వాల్మీకి మహర్షి అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్. నరసింహ ఎన్. రాజు టి. హన్మంత్ రాజేష్, రమేష్, ఆర్. నర్సిములు, అర్జున్ యస్.రవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. పులిమామిడి గ్రామంలో మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో గురువారం ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్ గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నర్వ : నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో 10 లక్షలతో నిర్మించిన వాల్మీకి కమ్యూనిటీ భవనాన్ని గురువారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నర్వ మండల మండల వాల్మీకి నాయకులతో కలిసి ప్రారంభిచారు.నర్వ మండల వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో జయంతి సందర్భంగా వాల్మీకి ఆలయంలో వాల్మీకి మహర్షి కి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికీ ఆదర్శమని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్య ఆసుపత్రి నందు పశువులకు ఉచిత గాలికుంటు టీకాలను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించి ఉచిత టీకాలను అందజేశారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా,మండల,గ్రామాల నాయకులతో పాటు వివిధ పార్టీల ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు, గ్రామాల వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు.







విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. సైకిలింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(సిఎఫ్ఐ) ఆదేశాల మేరకు గత నెల 14 ,15 తేదీలలో నిజామాబాద్ జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో దక్షిణ భారతదేశ స్థాయి (సౌత్ జోన్) కేలో ఇండియా ఉమెన్స్ రోడ్ స్పీడ్ పది కిలోమీటర్ల సైకిల్ పోటీలలో నిర్వహించారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాల యంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా నుండి 22 మంది బాలికలు పాల్గొని, ప్రశంసాపత్రాలు మెడల్స్ పొందిన బాలికలను, మెదక్ జిల్లా రామాయణం పేట లో జరిగిన మౌంటెన్ సైకిల్ రేస్‌లో పాల్గొన్న విద్యార్థులను విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులు బాగా చదివి బాగా ఆడాలని సూచించారు. క్రీడల్లో బాగా రాణిస్తే రెండు శాతం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని,రాబోవు జాతీయ స్థాయి క్రీడల్లో బాగా రాణించాలని,క్రీడల వలన బంగారు భవిష్యత్తు ఉంటుందని మానసిక ఉల్లాసము, శారీరక దారుఢ్యం సమాజంలో గౌరవం సంపూర్ణ ఆరోగ్యము ఉంటాయని, మీకు సైకలింగ్ క్రీడల్లో కోచింగ్ ఇస్తు గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణి ముత్యాలను వెలికి తీస్తున్న విశ్రాంత పీఈటి బి. గోపాలం ను, పిటి మాస్టర్ లను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పి టీ మాస్టర్లు సి.అమ్రేష్, స్వరూప, పుష్ప లత, దామోదర్, మధు, సైక్లింగ్ పోటీలలో పాల్గొన్న బాలికలు బి.అనిత, సి.అక్షయ, గాయత్రి, వి.లావణ్య, బి.పల్లవి, చైత్ర, ఎం.సృజన, పి.శ్రావణి, ఎం. శైలజ, ఆర్.అశ్విని, శోభ, శృతి, శ్రావణి, అక్షర, హారిక, మల్లేశ్వరి, సింధు, ఎం. పల్లవి, త్రివేణి, శిరీష, జయలలిత మొదలగు వారు పాల్గొన్నారు.

బీసీ గణన పక్షపాతం లేకుండా నిర్వహించాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్

నవతెలంగాణ-కందనూలు



రాష్ట్రంలో నిర్వహించే బీసీ గణన ప్రభుత్వం పక్షపాతంగా నిర్వహించాలని. బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేసే ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రాష్ట్రంలో నిలిపివేసే వరకు పోరాటాలు చేస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ గురువారం నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో బీసీ కార్యాలయంలో బీసీ సంఘం నాయకులు ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల గణనతో పాటు రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సమగ్ర సర్వే నిర్వహిస్తేనే విద్యా ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితిగతులపై శాస్త్రీయంగా సంపూర్ణ సమాచారం లభ్యమవుతుందని అన్నారు. బీసీ గణనల్లో పక్షపాతం చూపిస్తే స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకుంటామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో సమగ్ర కులాల గణన జరిగితే సంపద సృష్టించడంలో ఏ సామాజిక వర్గం వాటా ఎంత? ఎవరు ఎక్కువగా అనుభవిస్తున్నది ఎంత?అన్న లెక్కలు సంపూర్ణంగా బయట పడతాయని, అప్పుడే కాంగ్రెస్ ప్రకటించిన ఏడవ గ్యారెంటీ సామాజిక న్యాయం అన్న నానుడి అర్థం ఉంటుందని అన్నారు. ఈ నెల 24 నుండి ప్రారంభమయ్యే సమగ్ర కుల గణన ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా తిరిగి కొందరితో చర్చించడం ద్వారా సమగ్ర నివేదిక తయారుచేయలేరని ఇంటింటి సర్వే ప్రారంభించాలని హెచ్చరించారు.రాష్ట్రంలో బీసీలకు సామా జిక న్యాయం. ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ల సవరణ జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ధన్నోజు అరవింద్ చారి, గొడుగు రాజు, శంకర్, మౌలానా,నవీన్, మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాధికారతతోనే ఎస్సీల అభివృద్ధి...

కల్వకుర్తి టౌన్ : ఆర్థిక సాధికారత తోనే ఎస్సీ ల అభివృద్ధి జరుగుతుందని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం పేర్కొన్నారు.గురువారం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను నాగర్ కర్నూల్ జిల్లా మిక్కి కమిటీ ఆధ్వర్యంలో కలిశారు.ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతశ్రీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సంక్షేమానికి అభివృద్ధికి పాటుపాడుతుందని ఆయన పేర్కొన్నారు.గత పాలనలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు.యువత ప్రభుత్వాలపై ఆధారపడకుండా పారిశ్రా మిక రంగంలో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఎస్సీ యువత వృద్ధి లోకి రావాలని అన్నారు..యువతను పారిశ్రామిక వేత్తలను తయారు చేయడానికి మిక్కి చేస్తున్న కృషి అభినందనీయం ప్రీతం పేర్కొన్నారు.మాదిగల వ్యాపార వేత్తలను తయారు చేయడమే మిక్కి లక్ష్యం...మిక్కి రాష్ట అధ్యక్షులు విప్లవ్ చంద్ర గాంధీ తరతరాలు సామాజిక ఆర్థిక రంగాల్లో వెనుకబడి ఉన్న మాదిగ యువతను వ్యాపారవేత్తలుగా తయారుచేయడమే మిక్కి లక్ష్యమని మిక్కీ రాష్ట్ర అధ్యక్షులు విప్లవ చంద్ర గాంధీ,ప్రధాన కార్యదర్శి బుడుమా ఉమాపతి పేర్కొన్నారు .ప్రభుత్వాలు కల్పిస్తున్న రైతులను ఉపయోగించుకొని యువత తమ లక్ష్యసాధన వైపు అడిగిడాలని వారన్నారు కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు దుబ్బ నగేష్ మిక్కీ రాష్ట్ర కమిటీ సభ్యులు మన జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

మండల పరిధిలోని కొత్తపేటగ్రామానికి చెందిన పెద్ద బుద్ధి లక్ష్మి, సుధాకర్ అన్న కుమారుడు పెద్ద బుద్ధి పవన్ 2024 డీఎస్సీలో ఉపాధ్యాయ వృత్తికి సెలెక్ట్ అయ్యాడు. గురువారం కు గ్రామమైన కొత్తపేట గ్రామం నుండి ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన పెద్ద బుద్ధి పవన్ కు గ్రామస్తులు, యువకులు, గ్రామ పెద్దలైన గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాకేష్(చిత్ర నాథ్) ఆధ్వర్యంలో పెద్ద బుద్ధి పవన్ కుమార్ కు శాలువా కప్పి సన్మానించారు. ఆయనతోపాటు హీరా లాల్ సింగ్ చౌట చంద్రయ్య నాగరాజు మల్లేష్ జనార్ధన్ సాయిబాబా లు ఉన్నారు. కు గ్రామమైన కొత్తపేటకు పేరు ప్రతిష్టలు తెచ్చినందుకు పవన్ కుమారులను వారు అభినందించారు.

అధ్వానంగా బీటీ రోడ్లు



నవ తెలంగాణ - క్రిష్టా

స్వాతంత్రం సిద్ధించి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ క్రిష్టా మండలంలో సరైన రవాణా సౌకర్యం లేదు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం పల్లెల్లోనే ఉండాలని గొప్ప గొప్ప నేతలు కలలు కన్నప్పటికీ అవి కలలుగానే నిలిచిపోయాయి. కంప్యూటర్ యుగంలో మనిషి పోటీపడి మేధాశక్తిని పెంపొంది అంతరిక్షంలో అడుగుపెడుతున్న ఈ రోజుల్లో రవాణా సౌకర్యం లేక మండల వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పాలకులు, అధికారులు రవాణా సౌకర్యం పై శ్రద్ధ చూపకపోవడంతో మారుమూల ప్రాంతాల్లో రహదారులు అద్వానంగా మారాయి. మండలంలో రవాణా సౌకర్యం మెరుగుపడేందుకు రహదారుల నిర్మాణం దిశగా కృషి చేయాల్సిన పాలకులు, అధికారులు నిర్లక్ష్య వైఖరి కారణంగానే మండలంలోని రహదారులు అధ్వానంగా ఉన్నాయని, కొత్త రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోకపోవడంతో మండలంలోని ప్రయాణికుల ప్రమాదకరంగా ఉందన్నారు. గుంతల మయంగా మారి స్థానిక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వాధి కారులు స్పందించి మండలంలోని రహదారులను నిర్మించి రవాణా సౌకర్యం కల్పించాలని, బీటీ రోడ్లపై క్రేజీ వీల్స్ తిరగకుండా, అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హైదరాబాదులో జరిగే విలీన సభను జయప్రదం చేయండి



నవతెలంగాణ - మక్తల్

అక్టోబర్ 20, 2024న నిర్వహించే విలీన సభకు హాజరై విజయవంతం చేయాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యస్ కిరణ్ అన్నారు. మక్తల్ పట్టణంలో హైద్రాబాద్ లో జరిగే విలీన సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యస్ కిరణ్ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గంపై, ప్రభుత్వాల యజమానుల అణచివేత, దోపిడి పెరుగుతున్నది. కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయి. ఆర్థిక దోపిడీయే కాకుండా, మత ఉన్మాద దృక్పథంతో ఫాసిస్టు విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నది. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది. అక్టోబర్ 20, 2024న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జనరల్ బాడీలో విలీన ప్రకటన చేయాలని నిర్ణయించామన్నారు. అక్టోబర్ 20, 2024న నిర్వహించే విలీన సభకు హాజరై విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెంకటేష్ , మల్లేష్ , రాము, నరేష్ , తాయప్ప ,నారాయణ , చంద్రప్ప , నబి, వెంకటయ్య , లింగప్ప , పరుశురాం , నర్సిములు పాల్గొన్నారు

ఎస్సీ వర్గీకరణ ఫలాలు డీఎస్సీ లో కూడా అమలు చేయాలి

తెలంగాణ దండోరా జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లె విష్ణు మహారాజ్.

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు నిర్దేశించిన వర్గీకరణ అంశం పైన తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మొదటగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి హామీ విషయంపై ఉపాధ్యాయుల జాబుల పైన కూడా మాదిగలకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని, మాదిగలకు వర్గీకరణ ఫలాలు అందించాలని తెలంగాణ దండోరా జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లె విష్ణు ప్రభుత్వాన్ని కోరారు. ముమ్ముందు నిర్వహించబోయే అన్ని నోటిఫికేషన్లు జాబ్ మేళాలతో కూడా మాదిగలకు తగిన ఫలితాలు దక్కేలా చూడాలని . సుప్రీంకోర్టు తీర్పును తక్షణమే అమలుచేసి మాదిగలకు తగు న్యాయం చేయాలని బొల్లె విష్ణు అన్నారు . వర్గీకరణ అనేది ఏ ఒక్క వర్గానికి వ్యతిరేకం కాదని జనాభా ప్రాతిపదికన మాదిగలు దక్కవలసిన వాటా గురించి మాత్రమే మాట్లాడుతున్నానని ఆయన అన్నారు.